హరహర మహాదేవ

● అంబరాన్ని తాకిన అమరేశ్వరుని రథోత్సవం



అమరావతిలో కొలువైన బాల చాముండికా సమేత అమరేశ్వరస్వామి వారి దివ్యరథోత్సవ సంబరం ఆదివారం అంబరాన్ని తాకింది. బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన దివ్యరథంపై ఉంచారు. రథోత్సవాన్ని ఆలయ అధికారి వేమూరి గోపి, ఉత్సవ అధికారి సైదమ్మ బాయి టెంకాయలు కొట్టి సాయంత్రం 4.53 గంటలకు ప్రారంభించారు. ఉత్సవ మూర్తుల విగ్రహాలను పూజలు నిర్వహించి దివ్య రథం పైకి చేర్చారు. వేలాదిమంది భక్తులు రథం మోకును పట్టుకుని శంభోశంకర సాంబశివ.. అంటూ రథాన్ని ముందుకు లాగుతూ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. రథోత్సవానికి ముందు కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు, మంగళవాద్యాలు భక్తులను అలరించాయి. డీఎస్పీ పర్యవేక్షణలో సీఐలు, ఎస్‌ఐలు తమ సిబ్బందితో కలసి విధులు నిర్వహించి రథోత్సవాన్ని ప్రశాంతంగా ముగించారు. - అమరావతి



● రథోత్సవానికి హాజరైన భక్త జన సందోహం

ఆర్టీసీ బస్సులా.. వైసీపీ రథాలా?

- వైసీపీ సిద్ధం సభకు ఆర్టీసీ బస్సులు
- ఉన్నవన్నీ మేదరమెట్ల సభకే..
- ప్రయాణీకుల తీవ్ర ఇక్కట్లు
- ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు బలవంతంగా..
- శనివారం రాత్రి నుంచే బస్సులన్నీ తరలింపు
- విశాఖ, శ్రీకాకుళం జిల్లాల బస్సులు బాపట్ల గుంటూరు జిల్లాలకు..
- తిండీ తిప్పలు లేక డ్రైవర్ల అవస్థలు
- దోచేసిన ప్రైవేటు వాహనదారులు
- సీఎం సభ అంటే ప్రయాణం వాయిదా వేసుకోవాల్సిన దుస్థితి

బాపట్ల జిల్లా మేదరమెట్లలో నిర్వహించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభ ప్రయాణీకులకు చుక్కలు చూపించింది. జనసమీకరణకు ఆర్టీసీ బస్సులను వినియోగించారు. ఒక్క బస్సు కూడా లేకుండా మొత్తం ఆర్టీసీ పల్లెవెలుగు బస్సులన్నీ అద్దంకి బాట పడితే, దూర ప్రాంతాలకే కాకుండా, దగ్గర్లోని ఊర్లకు వెళ్లటానికి కూడా జనం అవస్థలు పడాల్సి వచ్చింది. సభ ఆదివారం అయితే, శనివారం రాత్రి నుంచే గ్రామీణ ప్రాంతాల బస్సు సర్వీసులను రద్దుచేసి వైసీపీ భజనకోసం పంపేశారు. బస్సుల కొరతతో ప్రయాణీకులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. గంటల కొద్ది బస్టాండ్‌లలో ప్రయాణీకులు పడి గాపులు కాశారు. ఆర్టీసీ బస్సులను సభకు పంపి తమను ఇబ్బందులకు గురిచేయడం దారుణమని ప్రయాణీకులు విమర్శించారు.



నరసరావుపేట బస్టాండ్‌లో బస్సు ఎక్కేందుకు ప్రయాణీకుల పాట్లు



మాచర్ల ఆర్టీసీ డిపోలో గంటల తరబడి వేచి ఉన్న ప్రయాణికులు



బస్సులు లేక ఆర్‌టీసీ ఆవరణలో కూర్చొని ఉన్న ప్రయాణికులు

నరసరావుపేట, తెనాలి, బాపట్ల, గుంటూరు, మార్చి 10: బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం మేదరమెట్లలో ఆదివారం జరిగిన సీఎం జగన్ నిర్వహించిన సిద్ధం సభకు ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా 601 బస్సులను ఏర్పాటు చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని బాపట్ల, పల్నాడుతో పాటు కొత్తగా ఏర్పడిన గుంటూరు జిల్లా నుంచి పల్లెవెలుగు సర్వీసులన్నీ సీఎం సభకే తరలించారు. దాంతో ప్రయాణీకులు తమ గమ్యస్థానాలకు చేరాలంటే ఆర్టీసీ బస్సుల్లేక ప్రత్యక్ష నరకాన్ని చవి చూశారు. ఇదే సమయంలో ప్రైవేటు వాహనాల బాట పట్టాల్సిన పరిస్థితి నెలకొంది. సభ ఆదివారం అయితే, శనివారం రాత్రి నుంచే గ్రామీణ ప్రాంతాల బస్సు సర్వీసులను రద్దుచేసి వైసీపీ క్యాడర్ కోసం పంపేశారు. శనివారం తెనాలి బస్టాండ్‌కు వచ్చిన జనం ఒక్క బస్సు కూడా కనిపించకపోవటంతో చీకటిలో దిక్కుతోచక భయపడిపోయిన పరిస్థితి. మహిళలు, చిన్నారులు తెనాలి, పొన్నూరు, రేపల్లె, బాపట్ల, చివరకు గుంటూరు ప్రధాన బస్టాండ్‌లోనూ నిరీక్షించాల్సి వచ్చింది. బస్టాండ్‌లలో కనీస వసతులు లేకపోవటం, దోమల తీవ్రత ఎక్కువగా ఉండటంతో శనివారం రాత్రే ప్రయాణికులు నరకం చూశారు. స్తోమత ఉన్నవారు అధిక రేట్లకు ఆటోలు మాట్లాడుకుని సొంత గ్రామాలకు చేరితే, చాలామంది బస్టాండ్‌లలోనే నిద్రించాల్సి వచ్చింది. అయితే వీరికి ఆదివారం కూడా తిప్పలు తప్పలేదు. శనివారం రాత్రి 20 కి.మీటర్ల దూరానికి రూ.100 ఆటోలకు ఛార్జి చేస్తే, ఆదివారం రూ.150 నుంచి రూ.200 వరకు వసూలు చేశారు. దీంతో పేదలకు ప్రయాణ కష్టాలు మోయలేని విధంగా మారాయి. సర్వీస్ ఆటోలయితే సాధారణ రోజుల్లో తీసుకునే ఛార్జికంటే రెండు నుంచి మూడురెట్లు అదనంగా పిండేశారు. ఇక స్కూల్ బస్సులయితే సరేసరి. ఒక్క బస్సును కూడా వదలేదు. సిబ్బంది లేరన్నా, బస్సు అంతదూరం వెళ్లటం కష్టమన్నా అవేమీ కుదరదంటూ అధికారులే బలవంతంగా బస్సులను బెదిరించి మరీ రప్పించుకున్నారు. అయితే కొందరు ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లు ఆయిల్ ఖర్చులు ఇచ్చి స్కూల్ బస్సులను జనాన్ని తరలించేందుకు తీసుకుపోతే, కొందరు మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా యాజమాన్యాలను ఇతర కారణాలు చూపి బెదిరించి మరీ తరలించుకుపోయారు. తీరా నియోజకవర్గంలోని ఒక ఇన్‌ఛార్జ్ అయితే ఏకంగా బెదిరింపులకే దిగారని యజమానులు ఆవేదన చెందారు. కనీసం ఆయిల్ ఖర్చులుకూడా ఇవ్వకుండా స్కూల్ వారిపైనే భారం వేసిమరీ తీసుకుపోవటం కొసమెరుపు.

డ్రైవర్ల అవస్థలు అన్నీఇన్నీ కావు..

తెనాలి, పొన్నూరు, వేమూరు, రేపల్లె నియోజకవర్గాలకు ఎక్కువగా విజయవాడ డిపో బస్సులు వస్తే, కొన్ని విశాఖ డిపో, శ్రీకాకుళం డిపో బస్సులు కూడా వచ్చి చేరాయి. వీరు ఈ ప్రాంతానికి రావటానికి శనివారం ఉదయం నుంచే ప్రయాణం చేయాల్సి వచ్చింది. ఇక గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి వచ్చిన బస్సుల సిబ్బందయితే ముందురోజు శివరాత్రి కావటంతో కోటప్పకొండ, క్వారీ, గోవాడ వంటి శైవక్షేత్రాలకు స్పెషల్ సర్వీసులకింద వెళ్లి, తెల్లవార్లూ నిద్రలేకపోయినా, అటువంటివారినీ నిర్దాక్షిణ్యంగా పంపారని ఆర్టీసీ కార్మిక సంఘాల ఆరోపణ. వీరికీ గ్రామీణ ప్రాంతాలకు వెళితే రోడ్లపైనే జాగారం చెయ్యాల్సిన పరిస్థితి.

సింగడు అద్దంకి పోయాడు... వచ్చాడు

అద్దంకి సభకు భారీగా జనాన్ని సమీకరించి వైసీపీ బలం నిరూపించాలని తలిస్తే, బస్సులు మాత్రం జనం కోసం ఎదురుచూడాల్సి వచ్చింది. ఇక్కడ సింగడు అద్దంకి పోనూపోయాడు.. రానూ వచ్చాడు అన్న సామెతలా బస్సులయితే వేలసంఖ్యలో పరుగులు పెట్టాయి కానీ, ఒక్కో బస్సులో కారులో పట్టినంతమంది జనం ఉండటం విశేషం. తెనాలి నియోజకవర్గం నుంచి మొదట 400 బస్సులు, పొన్నూరు నుంచి 250 బస్సులు, వేమూరు నియోజకవర్గం నుంచి 300 బస్సులు, రేపల్లె నుంచి 400 బస్సులు బయలు దేరుతాయని మొదట చెప్పినా, తర్వాత 130 నుంచి 150 బస్సులకే సరిపెట్టుకోవలసి వచ్చింది. కొన్ని నియోజకవర్గాల్లో అయితే వాటిలోనూ జనం ఎక్కించటం కష్టమైన పరిస్థితి.

ఇప్పుడు గుర్తొచ్చామా... కార్యకర్తల అసంతృప్తి...

మేదరమెట్లలో సిద్ధం సభకు తరలిరావాలన్న వైసీపీ అధిష్ఠానం పిలుపుపై క్షేత్రస్థాయిలో కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. ఐదేళ్ళ అధికారంలో ఉన్న సమయంలో కార్యకర్తలను పట్టించుకోని అధిష్ఠానం ఇప్పుడు ఎన్నికలు సమీపించగానే మేము గుర్తొచ్చామా అంటూ కొందరు సిద్ధం సభకు వెళ్ళకుండా దూరంగా ఉన్నారు.

పలు డిపోల నుంచి..

రేపల్లె పట్టణంలో ఆర్టీసీ డిపో నుంచి 70 బస్సులు తరలి వెళ్ళాయి నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలలోని బస్సులు కూడా నడి పారు. పొన్నూరు నియోజకవర్గం నుంచి 15 వేల మందిని సమీకరించాలని అధికార పార్టీ నాయకులు స్థానిక వైసీపీ నాయకులను ఆదేశించిన్నట్లు సమాచారం. ఇందుకు తగ్గట్లుగా ఆర్టీస బస్సులతో పాటు పలు పాఠశాలకు చెందిన 150 బస్సులను పొన్నూరు నియోజక వర్గానికి కేటాయించారు. బాపట్ల డిపో పరిధిలో 44 సర్వీస్‌లు ఉన్నప్పటికీ ఒక్క సర్వీస్ కూడా ప్రయాణికుల అవసరాలకు కేటాయించలేదు.

పల్నాడు జిల్లాలో..

పల్నాడు జిల్లాలోని నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి, మాచర్ల, పిడుగురాళ్ళ, చిలకలూరిపేట, సత్తెనపల్లి డిపోల నుంచి ఉన్న వాటిలో 50 శాతానికి పైగా బస్సులను సిద్ధం సభ కోసం ఏర్పాటు చేశారు. ఆయా డిపోల్లో 316 ఆర్టీసీ బస్సులుకుగాను వీటిలో 167 బస్సులు సభకు తరలివెళ్ళాయి. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి బస్సులు ఏర్పాటు చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను బలవంతంగా తీసుకున్నారు. రవాణా శాఖకు ప్రైవేట్ విద్యాసంస్థల బస్సుల బాధ్యతలను అప్పగించారు. సదరు అధికారులు ఆ బస్సులను సభకు ఏర్పాటు చేయాల్సిందేనని బెదిరించినట్లు ప్రచారం. జిల్లాలో ప్రయాణీకులు బస్సుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చంటి పిల్లలతో తల్లులు, వృద్ధులు పడ్డ అవస్థలు చెప్పనలవికావు. సత్తెనపల్లి ఆర్టీసీ డిపో పరిధిలో 43 బస్సులను మేదరమెట్ల సిద్ధం సభకు తరలించారు. సత్తెనపల్లి నుంచి నరసరావుపేట, గుంటూరు, మాదిపాడు, అమరావతి ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. వినుకొండ ఆర్టీసీ డిపో నుంచి 60 బస్సులను మేదరమెట్లకు పంపారు. కేవలం 18 హైయర్ బస్సులు వివిధ రూట్లలో నడిపారు. మాచర్ల డిపో నుంచి 51 బస్సులను సభకు తరలించారు. దాచేపల్లి బస్టాండ్ సెంటర్‌లో గుంటూరు, మాచర్ల వెళ్లే ప్రయాణీకులు కాకుండా తెలంగాణకు వెళ్లే ప్రయాణీకులు కూడా బస్సులు కోసం ఎండలోనే నిరీక్షించాల్సి వచ్చింది.

ప్రతి బస్సుకు 12 వేలు..

సిద్ధం సభకు వచ్చేవారికి ప్రతి బస్సుకు రూ.12 వేల చొప్పున అందించినట్లు సమాచారం. బస్సులో ఎంతమంది వచ్చిన రూ.12వేలతో సర్దుకోవాల్సిందే, కొన్నిచోట్ల ఒక్కొక్కరికి రూ.500, భోజనం అందించినట్లు గ్రామాల్లో ప్రచారం జరుగుతున్నది. ఈవిధంగా సిద్ధ సభకు మద్యం, డబ్బులు, భోజనం పంపిణీ చేసి తరలించారు.



దాచేపల్లిలో ప్రయాణికుల పడిగాపులు

కన్నా... ఔదార్యం



ప్రయాణీకులకు చార్జీలు ఇచ్చి ఆటోలు, కార్లలో పంపిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, మార్చి 10: సత్తెనపల్లిలో టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఔదార్యం చాటుకున్నారు. ప్రకాశం జిల్లా మేదర మెట్లలో సిద్ధం సభకు సత్తెనపల్లి ఆర్టీసీ డిపో నుంచి 43 బస్సులను తరలించారు. దీంతో సత్తెనపల్లిలో ఆర్టీసీ బస్సులు లేక తాలూకా సెంటర్‌లో ప్రయాణీ కులు ఇబ్బందులు పడ్డారు. అటుగా వెళ్తున్న కన్నా తన వాహనాన్ని ఆపి తాలూకా సెంటర్‌లో ప్రయాణీకులతో మాట్లాడారు. తాము వివిధ ప్రాంతాలకు వెళ్ళటం కోసం బస్సుల కోసం ఎదురు చూస్తున్నామని, బస్సులు రాకపోవటంతో ఆటోలో గుంటూరుకు రూ.వంద, నరసరావుపేటకు రూ.50 చెల్లించాల్సి వస్తుందని ప్రయాణీకులు కన్నా వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కన్నా ఆటోలను, కార్లను పిలిపించి సొంత డబ్బులు చెల్లించి అక్కడ ఆ సమయంలో ఉన్న ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చాలని తెలిపారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ ప్రజల సమస్యలు సైకో ముఖ్యమంత్రికి పట్టవన్నారు. పది కిలో మీటర్ల దూరానికి సైతం హెలికాప్టర్‌లో వెళ్ళే ముఖ్యమంత్రికి ప్రజల సమస్యలు ఏం తెలుస్తాయని? ఆయన ప్రశ్నించారు. లక్ష్మీతులసి కూడా తన కారులో వృద్ధులైన ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చారు.



తన కారులో ప్రయాణికుల ఎక్కిస్తున్న లక్ష్మీతులసి

ఎన్‌టీఆర్ బస్టాండ్‌లో జనజాతరే..



గుంటూరులో బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు

గుంటూరు ఎన్‌టీఆర్ బస్టాండ్‌లో ఆదివారం జనజాతరను తలపించింది. గుడారాల పండుగ ఆదివారం ముగియటంతో పెద్ద ఎత్తున భక్తుల రద్దీ నెలకొంది. అసలే ఉన్న బస్సులే సరిపోని పరిస్థితి నెలకొంటే ఇక బస్సులన్నీ సీఎం సభకు తరలించటంతో రద్దీ ఒక్కసారిగా పెరిగింది. గోరంట్ల నుంచి ప్రైవేటు వాహనాలతో బస్టాండ్‌కు చేరుకున్న ప్రయాణీకులు రాత్రంతా బస్సుల కోసం ప్రయాణీకులు పడిగాపులు కాయాల్సి వచ్చింది. గుంటూరు జిల్లా నుంచి 193 సర్వీసులు తరలిస్తుండగా గుంటూరు-1 డిపో నుంచి 64, గుంటూరు-2 డిపో 44, తెనాలి 40, మంగళగిరి డిపో 23, పొన్నూరు 22 సర్వీసులను సీఎం సభకు కేటాయించారు. మంగళగిరి డిపో పల్లెవెలుగు సర్వీ సులు ఉన్నవే 24 అందులో 23 సర్వీసులు కేటాయించేశారు. గుంటూరు-1 డిపోలోనూ 65 పల్లె వెలుగు సర్వీసులుండగా అందులో 64 బస్సులు తరలించి ప్ర యాణీకులను గాలికి వదిలేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.



బస్సులు లేక వెల వెల బోతున్న చిలకలూరిపేట ఆర్టీసీ బస్టాండ్

దేవుని స్తుతిస్తే అధిక మహిమ

- హోసన్న మినిస్ట్రీస్ అధ్యక్షులు అబ్రహాం సందేశం
- ముగిసిన గుడారాల పండుగ



సందేశమిస్తున్న హోసన్న మినిస్ట్రీస్ అధ్యక్షుడు అబ్రహాం

గుంటూరు(తూర్పు), మార్చి10: వాక్యాన్ని ధ్యానించాలి, ఇంటింటికి చెప్పాలి, అప్పుడే ఏసయ్య హృదయాన్ని తాకుతాడు అని హోసన్న మినిస్ట్రీస్ అధ్యక్షుడు అబ్రహాం సందేశమిచ్చారు. గోరంట్ల సమీపంలో హోసన్నా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 47వ అంతర్జాతీయ గుడారాల పండుగ ఆదివారం మధ్యాహ్నం ముగిసింది. చివరి రోజు ప్రార్థనలను పాస్టర్ జేమ్స్ ప్రారంభించారు. మనసు హిమం వలే పరిశుద్ధంగా ఉండాలి, క్రీస్తు మాటలు సువాసన కలిగి ఉన్నాయి, క్రీస్తు మనలను సువర్ణంగా మార్చును అని చీఫ్ పాస్టర్ జాన్‌వెస్లీ సందేశమి చ్చారు. తొలుత హోసన్నా మినిస్ట్రీస్ పాస్టర్లు, సిస్టర్లు పరలోక తేజస్సు అనురాగ పూర్ణుడా, గోత్రపు సింహమా అనే స్తుతి గీతాలు అలరించాయి. హోసన్నా మినిస్ట్రీస్ అధ్యక్షుడు అబ్రహాం ముగింపు సందేశానిస్తూ దేవుని మహిమ అధికంగా మనుషులపై ఉందని వా క్యోపదేశం చేశారు. గుడారాల పండుగకు వచ్చి న భక్తులు క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవా లని ఆయన ఆకాం క్షించారు. ఈ సందర్భంగా గుడారాల పండుగ విజయవంతం అయ్యేందుకు సహకరించిన ప్రభుత్వ శాఖలను నిర్వాహకులు, పాస్టర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ము గింపు కార్యక్రమంలో భాగంగా పాస్టర్లు ప్రాంగణమంతా తిరుగుతూ విశ్వాసులకు క్రీస్తు ఆశీ ర్వచనాలను అందించారు. గుడారాల పండుగ ముగియడంతో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వేలాది మంది విశ్వాసులు తమ స్వస్థలాలకు బయలుదేరి వెళ్లారు.



హజరైన విశ్వాసులు

గుంటూరు - గుంతకల్లు రైల్వే డబ్లింగ్‌లో...

నాలుగు సెక్షన్లు జాతికి అంకితం

- 12న వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న పీఎం మోదీ
- పశ్చిమ వైపున కోచ్ రెస్టారెంట్ అందుబాటులోకి తీసుకురానున్న రైల్వే

గుంటూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): గుంటూరు - గుంతకల్లు రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులో నిర్మాణం పూర్తి అయిన నాలుగు సెక్షన్లను ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఈ నెల 12వ తేదీన ఆయన గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నట్లు గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం.రామకృష్ణ తెలిపారు. ఆదివారం పట్టాభిపురంలోని రైల్‌వికాస్ భవన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాతులూరు - మునుమాక మధ్యన 16 కిలోమీటర్ల పొడవునా రూ.144 కోట్లతో రెండో రైలు మార్గం నిర్మాణం జరిగింది. ఇందు కోసం సాతులూరులో పొడవైన లూప్ కూడా నిర్మించారు. శావల్యాపురం - చీకటీగలపాలెం మధ్యన 17 కిలోమీటర్ల పొడవునా రూ.153 కోట్లు ఖర్చు చేసి పూర్తి చేశారు. జగ్గంబొట్ల కృష్ణాపురం - గిద్దలూరు మధ్యన 25 కిలోమీటర్ల పొడవునా రూ.225 కోట్లు, తర్లుపాడు - జగ్గంబొట్ల కృష్ణాపురం మధ్యన 21 కిలోమీటర్ల పొడవునా రూ.189 కోట్లను రెండో మార్గం కోసం ఖర్చు చేసి పూర్తి చేశారు. దీంతో గుంటూరు నుంచి గిద్దలూరు వరకు రెండో రైలుమార్గం అందుబాటులోకి వచ్చింది. గిద్దలూరు - దిగువమెట్ట సెక్షన్ కూడా శరవేగంగా నిర్మాణం జరుగుతుందని, ఆ తర్వాత దిగువమెట్ట - నంద్యాల మధ్యన డబ్లింగ్ చేస్తామని డీఆర్‌ఎం చెప్పారు. కాగా పూర్తి అయిన నాలుగు సెక్షన్లను ప్రధాని మోదీ మంగళవారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభిస్తారన్నారు.



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌ఎం ఎం రామకృష్ణ

ఇవికాక తుమ్మలచెరువులో నిర్మించిన మెస్సర్స్ చెట్టినాడ్ సిమెంట్స్ కార్పొరేషన్ ప్రైవేటు లిమిటెడ్ గతి శక్తి కార్గో టెర్మినల్, తిప్పర్తిలో నిర్మాణం చేసిన మెస్సర్స్ సాయిబాలాజీ వేర్‌హౌసింగ్, లాజిస్టిక్స్ ప్రైవేటు లిమిటెడ్ జీసీటీని కూడా ప్రధాని ప్రారంభిస్తారు. వీటి వలన పెద్దఎత్తున సరుకు రవాణ జరిగి రైల్వేకు ఆదాయం సమకూరుతుందని డీఆర్‌ఎం పేర్కొన్నారు. అలానే రేపల్లె, గుంటూరు, నరసరావుపేట, కంభం, గిద్దలూరు, నంద్యాల, నల్గొండలో ఏడు ప్రదేశాలలో ఒన్ స్టేషన్ ఒన్ ప్రొడక్ట్ అవుట్‌లెట్లను కూడా పీఎం ప్రారంభిస్తారని చెప్పారు. గుంటూరు రైల్వేస్టేషన్ పశ్చిమ వైపున నూతనంగా సకల హంగులతో నిర్మించిన కోచ్ రెస్టారెంట్‌ని కూడా మంగళవారం ప్రారంభించనున్నట్లు చెప్పారు సమావేశంలో డీసీఎం కమలాకర్‌బాబు, సీనియర్ డీఈఎన్ వెస్లు గౌతం పాల్గొన్నారు.

దిక్సూచి DIKSUCHI

ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయెన్స్

కరెంట్ అఫైర్స్ /జనరల్ ఎస్సే

చిరుతపులి, పులి అంటే ఎవరికైనా భయమే! ఒక్కోసారి ఇటువంటి క్రూరమృగాలు అడవులకు సమీపంలో ఉండే గ్రామాలపై దాడి చేసి జంతువులకు, మనుషులకు హాని కలిగిస్తుంటాయి. అలాంటి క్రూరమృగాలను ప్రత్యేకంగా సంరక్షించడం ఎందుకు? అనే సందేహం చాలామందికి కలగవచ్చు. నిజానికి పులి, చిరుత పులి వంటి ఆహార గొలుసులోని పై స్థాయి జంతువులు- జీవ వైవిధ్యాన్ని, ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడడంలో కీలకంగా వ్యవహరిస్తాయి. ఉదాహరణకు పులి, చిరుతపులి వంటి జీవులు అంతరించిపోతే గడ్డిమేసే జంతు జనాభా విపరీతంగా పెరిగి అటవీ భూముల్లో గడ్డి, చిన్నపాటి మొక్కలు కనుమరుగౌతాయి. దానితో పర్యావరణం, జీవావరణం దెబ్బతిని వర్షాభావ పరిస్థితులు తలెత్తడం, నేలలో తేమ తగ్గడం వంటి విపరిణామాలకు దారితీస్తుంది. అందుకే ప్రకృతి సమతుల్యాన్ని కాపాడాలంటే అంతరించిపోతున్న పులి జాతుల జనాభాను పరిరక్షించాల్సి ఉంది.

- ఇందుకోసం 1973లోనే పులుల సంరక్షణకు భారత ప్రభుత్వం 'ప్రాజెక్ట్ టైగర్'ను చేపట్టింది. పులుల ఆవాసాల సంరక్షణకు వాటి వేట నిరోధానికి స్థానిక గిరిజన జాతుల ప్రజలను, అటవీ పరిసర గ్రామాల ప్రజలను కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వాములను చేస్తూ పులుల సంరక్షణ ఆవశ్యకతపై వారిలో అవగాహన పెంచుతోంది.
- 2006-19 మధ్యకాలంలో ప్రభుత్వం పులుల సంఖ్యను పెంచడంపై ప్రత్యేక శ్రద్ధ వహించింది. టైగర్ ఇనీషియేటివ్ కార్యక్రమం ద్వారా పులుల సంఖ్యను రెండింతలు చేసింది. 2010లో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో నిర్వహించిన టైగర్ సమ్మిట్‌లో భారత ప్రధాని మోదీ 2022 నాటికి ప్రపంచంలోని అడవుల్లో గల పులుల జనాభాను రెండింతలు చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. 2022లో భారత దేశం ఆతిథ్యం ఇచ్చిన పులుల సంరక్షణపై ఆసియా దేశాల మంత్రుల రెండో సమావేశం(సెకండ్ ఏషియా మినిస్టీరియల్ కాన్ఫరెన్స్ ఆన్ టైగర్ కన్జర్వేషన్)'లో బిగ్ క్యాట్స్‌గా పిలిచే పులి, చిరుతపులి వంటి పులి జాతి జంతువుల సంరక్షణకు ఒక అంతర్జాతీయ కూటమిని ఏర్పాటు చేయాలని టైగర్ రేంజ్ కంట్రీస్(పులుల జనాభా గల దేశాలు) ఒక సూత్రప్రాయ అంగీకారానికి వచ్చాయి. 2023 ఏప్రిల్‌లో మైసూర్‌లో జరిగిన ప్రాజెక్ట్ టైగర్ 50 వసంతాల కార్యక్రమం సందర్భంగా ప్రధాని మోదీ 'ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ ఎలయెన్స్' ఏర్పాటును ప్రకటించారు.
- 2023 మార్చి 1న భారత రాజధాని న్యూఢిల్లీ హెడ్‌క్వార్టర్‌గా ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ ఎలయెన్స్(ఐబీసీఏ) ఏర్పాటుకు ఆమోదం లభించగా 2024 ఫిబ్రవరి 29న అధికారికంగా క్యాబినెట్ ప్రకటన వెలువడింది.

ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయెన్స్ అంటే?

- ఆహారపు గొలుసులో పై భాగంలో ఉండే ప్రిడేటర్స్ జాతులకు (బిగ్ క్యాట్‌గా పిలిచేవి) చెందిన ఏడు రకాల జీవులు- సింహం, పులి, చిరుతపులి, స్నోలెపర్డ్, లెపర్డ్, జాగ్వార్, ప్యూమా జాతి వన్యమృగాల సంరక్షణ, పరిరక్షణ కోసం పరస్పర సహకారం అందించుకొనేందుకు ఏర్పాటైన కూటమి 'ఇంటర్నషనల్ బిగ్ క్యాట్ ఎలయెన్స్'.
- ఈ కూటమిలో 97 బిగ్ క్యాట్ రేంజ్ కంట్రీస్(ఈ ఏడు జాతుల వన్యమృగాలు గల దేశాలు)తోపాటు అనేక ఏజెన్సీలు, ఔత్సాహిక దేశాలు కూడా భాగస్వాములుగా ఉంటాయి. అంటే ఇది 'మల్టీ కంట్రీ-మల్టీ ఏజెన్సీ కొయిలేషన్'గా చెప్పవచ్చు. భారతదేశంలో ఈ ఏడు బిగ్ క్యాట్ జాతుల్లో రెండు జాతులు (ప్యూమా, జాగ్వార్) మినహా మిగిలినవన్నీ మనుగడ సాగిస్తున్నాయి. భారత్‌తోపాటు ఈ కూటమిలో నేపాల్, బంగ్లాదేశ్, చైనా, భూటాన్ వంటి ఇతర ఆసియా దేశాలతోపాటు కొన్ని మధ్య ప్రాచ్యదేశాలు; ఉత్తర, దక్షిణ అమెరికా ఖండ దేశాలు; కాంబోడియా, మలేషియా, వియత్నాం, థాయ్‌లాండ్, లావో వంటి ఆగ్నేయాసియా దేశాలు; మరినామ్, ఇథియోపియా, కెన్యా, నైజీరియా, అర్మేనియా, టాంజానియా వంటి ఆఫ్రికా ఖండ దేశాలు భాగస్వాములుగా ఉండనున్నాయి. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్(ఐయూసీఎన్), స్నోలెపర్డ్ ట్రస్ట్, అమూర్ టైగర్ సెంటర్ ఈ కూటమిలో చేరేందుకు ఆసక్తి తెలిపాయి.

ఐబీసీఏ లక్ష్యాలు

- అనుసంధాన వేదికగా ఐబీసీఏ సభ్యదేశాల మధ్య సమాచార, విజ్ఞాన మార్పిడికి సాంకేతిక సహకారానికి తోడ్పాటునందించడం
- సరిహద్దు అడవుల్లో ఇరుగు పొరుగు దేశాలు ఉమ్మడిగా చర్యలు చేపట్టేందుకు, పర్యవేక్షణ ఒప్పందాలకు సహకరించడం
- శాస్త్రీయంగా దత్తాంశాల సేకరణకు కావాల్సిన టెక్నాలజీని సాంకేతిక పరికరాలను సభ్య దేశాల మధ్య బదిలీ చేయడం
- భద్రతా దళాల మధ్య అనుసంధానత పెంచడం ద్వారా వన్య ప్రాణుల అక్రమ రవాణాను ప్రపంచవ్యాప్తంగా అరికట్టడం
- వివిధ దేశాలు, వివిధ ఏజెన్సీలు, వివిధ స్థానిక కమ్యూనిటీలు, అనుభవజ్ఞుల మధ్య అనుసంధానత పెంచడం ద్వారా వారి అనుభవాలు; సాంప్రదాయక, వైవిధ్య వ్యూహాలను పరస్పర పంపిణీకి వీలు కల్పించి అంతరించే దశకు చేరుకుంటున్న బిగ్ క్యాట్ జాతులను పరిరక్షించడం.
- పర్యావరణాన్ని, జీవ వైవిధ్యాన్ని రక్షించి సుస్థిరాభివృద్ధికి బాటలు వేయడం



నిధుల సమీకరణ: వ్యవస్థాపక దాతగా భారత దేశం రూ.150 కోట్లను వన్ టైం బడ్జెటరీ సపోర్ట్‌గా వెచ్చించనుంది. రాబోయే అయిదేళ్ల కాలంలో (2028 వరకు) ఢిల్లీలో ఐబీసీఏ సెక్రటేరియెట్‌ను ఏర్పాటు చేయడం, ప్రాజెక్ట్ కార్యక్రమాలను నిర్వహించడం కోసం ఈ మొత్తాన్ని ఖర్చు చేయనుంది. ఇతర సభ్యదేశాలు కూడా కాలానుగుణంగా నిధులపరంగా, సాంకేతిక సహాయాల పరంగా సహకరించనున్నాయి.

ఐబీసీఏను భారత్‌లో ఏర్పాటు చేయడానికి కారణాలు: ప్రపంచవ్యాప్తంగా ఉన్న అడవుల్లో గల పులుల జనాభాలో 50 శాతం వరకు భారతదేశ అడవుల్లోనే ఉన్నాయి. 2006-19 మధ్య కాలంలో పులుల సంఖ్యను రెండింతలు చేసిన ఘనత, అనుభవం భారత్‌కు ఉన్నాయి. ప్రాజెక్ట్ టైగర్‌లో భాగంగా గత 50 ఏళ్లుగా ప్రజల భాగస్వామ్యంతో పులుల వేటను అరికట్టడంలోనూ; గిరిజనుల భద్రత, జీవనోపాధికి భంగం కలుగకుండా అటవీ ఉత్పత్తులను సేకరించడంలోనూ; పులుల ఆవాసాలకు భంగం కలగకుండా మనుషులు మసలుకునే వ్యూహాలను అమలుపరచడంలోనూ; అటవీ సరిహద్దు ప్రాంత ప్రజలను పులుల సంరక్షణ పరంగా జాగృతం చేయడంలోనూ; పులుల వేటను నిరోధించి వాటి శరీర భాగాల వ్యాపారాలను అడ్డుకోవడంలోనూ భారత్‌కు విస్తృతమైన అనుభవం ఉంది.

ఐబీసీఏ నిర్మాణం

- ఐబీసీఏకు భారతదేశం ప్రధాన కేంద్రంగా ఉంటుంది. ఇక్కడ ఒక సెక్రటేరియెట్ కూడా ఏర్పాటవుతుంది.
- ఐబీసీఏలో అసెంబ్లీ మెంబర్స్, స్టాండింగ్ కమిటీ ఏర్పాటును ప్రతిపాదించారు.
- భారత పర్యావరణ మంత్రిత్వ శాఖ ఐబీసీఏ సెక్రటేరియెట్‌కు ఒక తాత్కాలిక డైరెక్టర్ జనరల్‌ను నియమిస్తుంది
- కూటమి సభ్యదేశాలు సమావేశమై రోజువారీ విధి నిర్వహణ కోసం ఒక అధికారిక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసే వరకూ తాత్కాలిక డైరెక్టర్ జనరల్ ఈ బాధ్యతలు నిర్వహిస్తారు.



ఎం.బాలలత,
సివిల్స్ మెంటార్

కుషాణుల రాజకీయ, సాంస్కృతిక చరిత్ర

ఏపీపీఎస్సీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ హిస్టరీ

భారతదేశ చరిత్రలో కుషాణుల ప్రాముఖ్యం చాలా ఉంది. శక సంవత్సరాన్ని క్రీ.శ.78 మార్చి 22న కనిష్కుడు ప్రారంభించాడు. దీనినే శక క్యాలెండర్‌గా భావిస్తారు. కుషాణుల వంశంలో కనిష్కుడు గొప్పవాడు. ఇతనికి దేవపుత్ర, సీజర్, రెండో అశోకుడు అనే బిరుదులు ఉన్నాయి.

కుషాణుల చరిత్రకు ఆధారాలు: తొలి, మలి 'హన్‌వంశ' చరిత్రలు, బాక్ట్రియాలోని రాయబారి 'చాంగ్‌కెన్' రచనలు, హిందూ పురాణాలు, కల్హణుడు రాసిన 'రాజతరంగిణి'(కశ్మీర్‌ను పాలించిన రాజుల చరిత్ర), అశ్వఘోషుడు రాసిన 'మాధ్యమిక సూత్రం' మొదలైన గ్రంథాలు.

కుషాణుల రాజకీయ చరిత్ర: వీరు చైనాలోని 'యూచీ' తెగకు చెందిన వారు. వీరి స్వస్థలం చైనాలోని 'హుయాంగ్‌హూ' నదీ తీర ప్రాంతం. కుషాణులు చైనాలో 'హియాంక్' తెగ చేతిలో ఓడిపోయి భారత్‌కు వలస వచ్చారు. ఇక్కడి శకరాజులను ఓడించి స్థిరపడ్డారు. వీరు ఆక్రమించిన రాజ్యాన్ని ఐదు భాగాలుగా విభజించారు.

కుజుల కాడ్ఫిసెస్: ఇతడు రాజ్య స్థాపకుడు. ఇతడు నాలుగు యూచీ తెగలను ఓడించి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. శకులను ఓడించి, వారు నివసించిన ప్రాంతాల్లో స్థావరాలు ఏర్పాటు చేశాడు. వివాహ సంబంధాల ద్వారా రాజ్యాన్ని విస్తరించాడు. కుషాణులు, శకులు కలిసిపోయారు.

కుజుల కాడ్‌ఫైజ్: క్రీ.శ.15లో రాజ్యానికి వచ్చాడు. ఇతని తర్వాత విమాకాడ్‌ఫైజ్ పాలనలోకి వచ్చాడు. ఇతను క్రీ.శ.65 నుంచి 75 వరకు పాలించాడు. ఇతని విగ్రహంపై 'కుషాణ పుత్రషాహి విసుతకమ' అని ఉంది. విమాకాడ్‌ఫైజ్ తండ్రి కాలంలోనే గాంధార ప్రాంతంతోపాటు, పంజాబ్, మథుర, వారణాసి వరకు జయించాడు. చివరకు చైనా వాళ్ల చేతిలో ఓడిపోయాడు. రోమన్ చక్రవర్తి ఆస్థానానికి విమాకాడ్‌ఫైజ్ రాయబారిని పంపాడు. వర్తక వాణిజ్యాలు, వర్తక సంబంధాలు ఏర్పరచుకున్నాడు. ఇతని కాలంలోనే వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, వజ్రాలు రోమ్‌కు ఎగుమతి అయ్యేవి. దీనికి బదులుగా భారత్‌కు రోమ్ నుంచి 'బంగారు నాణేలు' దిగుమతి అయ్యాయి అని ప్లీని 'ద ఎల్డర్' అనే పుస్తకంలో పేర్కొన్నాడు. విమాకాడ్‌ఫైజ్ శైవమతాన్ని స్వీకరించినట్లు అతని నాణేలపై కన్పించే త్రిశూల ధారి, శివమూర్తి, నంది వాహనం బట్టి తెలుస్తోంది. ఇతనికి రాజాధిరాజా, మహారాజా అనే బిరుదులు ఉండేవి. ఇతని రాజధాని పురుషపురం లేదా పెషావర్. రెండో రాజధాని మథుర.

కనిష్కుడు: ఈ వంశంలో గొప్పవాడు. క్రీ.శ.78లో పాలనలోకి వచ్చాడు. ఈ సందర్భంగానే ఇండియన్ క్యాలెండర్ క్రీ.శ.78 మార్చి 22న ప్రారంభమైంది. కనిష్కుడు గొప్ప యోధుడు. ఇతడు కశ్మీర్‌ను జయించి తన రాజ్యంలో విలీనం చేశాడని కల్హణుడు తన 'రాజతరంగిణి'లో, ఆల్ బెరూని 'కితాబ్-ఇ-హింద్'లో పేర్కొన్నారు. ఇక్కడి నుంచే కనిష్కుడు అశ్వఘోషుడిని తన ఆస్థానానికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఉజ్జయినిలో ఉన్న పశ్చిమ క్షాత్రపులను ఓడించి 'మాళ్వా' ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నాడు.

నాలుగో బౌద్ధమత సమావేశం: ఈ సమావేశాన్ని కశ్మీర్‌లోని కుండలవనంలో నిర్వహించాడు. వసుమిత్రుడిని అధ్యక్షుడిగా, అశ్వఘోషుడిని ఉపాధ్యక్షుడిగా నియమించాడు. వసుమిత్రుడు 'మహా విభాష్యం' రచించాడు. అశ్వఘోషుడు 'సౌందర్యనందం', 'సారీపుత్ర ప్రకరణం', 'వజ్ర సూచీ' మొదలైన గ్రంథాలు రచించాడు. కనిష్కుని ఆస్థానంలో చరకుడు అనే గొప్ప వైద్యుడు ఉండేవాడు. ఇతను 'చరక సంహిత' అనే వైద్య గ్రంథం రాశాడు. కనిష్కుని కాలంలో బౌద్ధమతం హీనయానం, మహాయానం అని రెండు వర్గాలుగా చీలిపోయింది. చివరి రాజు వాసుదేవుడు.

ప్రాధాన్యం

వీరి కాలంలో సంస్కృతం, సాహిత్యం అభివృద్ధి చెందడం ప్రారంభమైంది. నాలుగో బౌద్ధమత సమావేశం సంస్కృతంలో జరిగింది. అశ్వఘోషుడిని తొలి సంస్కృత నాటక కర్తగా పరిగణిస్తారు. వీరి కాలంలో మూడు విభిన్న శిల్పకళ పాఠశాలలు అభివృద్ధి చెందాయి. అవి...

శిల్పకళ

గాంధార శిల్పకళ: దీనిని కనిష్కుడు ప్రారంభించాడు. గాంధార ప్రాంతం విదేశీయుల ప్రభావానికి లోనైంది. ఈ శిల్పాల్లో బుద్ధుని ముఖంలో సాత్విక స్వభావంతో కాకుండా, పౌరుషత్వం కనిపిస్తుంది. కండలు తిరిగిన శరీరం, రింగులు తిరిగిన జుట్టుతో బుద్ధుని విగ్రహాలు...ఆత్మలేని శరీరాల్లా ఉన్నాయి. అందువల్ల భారతీయ శైలిపై గాంధార శిల్పం ప్రభావం చూపలేదు.

క్రీ.శ. 5వ శతాబ్దంలో హూణుల దండయాత్రలో గాంధార శిల్పాలు కొంత వరకు ధ్వంసం అయ్యాయి. గ్రీకు-రోమన్ శిల్పకళ ప్రేరణతో ఇండో-గ్రీకు లక్షణాలతో ఏర్పడిందే గాంధార శిల్పకళ. బూడిదరంగు రాతితో చెక్కేవారు. దక్షిణాసియాలోని 'హెలెనిస్టిక్' కళతో దీనిని రూపొందించారు. తొలి విగ్రహం బిటర్‌గాం వద్ద లభించింది. ఎక్కువ విగ్రహాలు కాందహార్ లేదా గాంధార్‌లో లభ్యమయ్యాయి. బమియాన్‌లో ఉన్న అతిపెద్ద విగ్రహాన్ని గొప్ప ఉదాహరణగా చెప్పవచ్చు.

మథుర శిల్పకళ: ఈ శిల్పకళ కూడా క్రీ.శ.100 ప్రాంతంలో కనిష్కుని కాలంలోనే పుట్టింది. మథుర శిల్పకళలో మత, మతేతర శిల్పాలు ఉన్నాయి. మథుర శిల్పకళలో బౌద్ధ, జైన, హిందూ మతాల శిల్పాలు, నాగ, నాగిని శిల్పాలు గాక, సాలభంజిక శిల్పాలు ఉన్నాయి. ఈ శిల్పాలను సిక్రీలోని తెల్లచుక్కలు గల ఎర్ర ఇసుకరాతిలో తయారు చేశారు. వీటిలో స్త్రీల శిల్పాలు ఎక్కువగా ఉన్నాయి. భారతీయ రీతిలో మొదటి సారిగా బుద్ధుని శిల్పాన్ని మథుర శిల్పి సృష్టించాడు.

భోదిసత్వుని విగ్రహం: తల వెనుక ప్రభావ మండలంతో, తల చుట్టూ ముడుల టోపీ, కుడి చేయి అభయ ముద్రలో, ఎడమ చేయిలో కమండలం ఉంది. సుల్తాన్ గంజ్‌లో రాగితో చేసిన బుద్ధుని శిల్పం బర్మింగ్‌హోంలో ఉంది. ఇది గుప్తుల కాలంలో మథుర శిల్పకళ నుంచి ప్రేరణ పొందినట్లు తెలుస్తోంది.

- వాయువ్య భారతదేశంలోని గాంధార శిల్పకళ
- ఆంధ్రలో అమరావతి శిల్పకళ
- గంగా ప్రాంతంలో మథుర శిల్పకళ

సిల్క్‌రూట్: వీరి కాలంలోనే భారతదేశం, చైనా మధ్య వర్తక వాణిజ్యాలు అభివృద్ధి చెందాయి. భారత్, రోమన్ దేశాల మధ్య వాణిజ్యం అభివృద్ధి చెందింది. చైనాలో బౌద్ధమతం వ్యాప్తికి దారి తీసిన సిల్క్‌రూట్‌లోని పెద్ద భాగాలను కుషాణులు నియంత్రించారు. ఈ సమయంలోనే బౌద్ధమతం కొరియా, జపాన్‌లో వ్యాపించడం ప్రారంభమైంది.

నిర్మాణాలు: కుషాణుల ఆధ్వర్యంలో నూతన నగరాలు నిర్మించారు. పురుషపురం, కశ్మీర్ మొదలైనవి. చైత్యాలు, అందమైన శిల్పాలను నిర్మించారు.

- మొదట కుషాణులను విదేశీయులుగా భావించినప్పటికీ... వారి పద్ధతులు, పాలన సంస్కరణలు పూర్తిగా భారతీయీకరించబడ్డాయి.
- భారతీయ చరిత్రలో కుషాణుల కాలం గుప్తుల స్వర్ణయుగానికి నాంది అని చెప్పవచ్చు.

సామ్రాజ్య పతనం: కనిష్కుని తర్వాత అతని కుమారుడు వశిష్కుడు రాజ్యానికి వచ్చాడు. వశిష్క తరవాత హువిష్క, రెండో కనిష్క వరుసగా పాలించారు. రెండో కనిష్కుని తరవాత చివరి రాజు వాసుదేవుడు. ఇతని తర్వాత క్రీ.శ. 176లో కుషాణుల రాజ్యం అంతరించింది.



డాక్టర్ ఐ. నీలా,
అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల, సూర్యాపేట.

పురుగుల అన్నం.. బొద్దింకల చికెన్..!

- నూజివీడు ట్రిపుల్ ఐటీ మెస్‌లో అధ్వానం
- నాణ్యమైన భోజనం అందించడంలో ప్రభుత్వం విఫలం
- వసతి దీవెన అంటూ ప్రచార ఆర్భాటానికే ప్రాధాన్యం

నూజివీడు టౌన్, మార్చి 10: విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా వసతిదీవెన అమలు చేస్తున్నామని జగన్ సర్కారు డబ్బా కొట్టుకుంటోంది. కానీ.. క్షేత్రస్థాయిలో మాత్రం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదు. ఏలూరు జిల్లా నూజివీడు ట్రిపుల్ ఐటీలో క్యాంపస్‌లోని ఓ మెస్‌లో అన్నంలో పురుగులు.. చికెన్ కర్రీలో బొద్దింకలు రావడమే దీనికి నిదర్శనం. ట్రిపుల్ ఐటీలోని కేఎంకే మెస్‌లో పీయూసీ ద్వితీయ, ఇంజినీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులు సుమారు వెయ్యి మందికి భోజన వసతి కల్పిస్తున్నారు. ఆదివారం భోజన సమయంలో చికెన్ కర్రీలో బొద్దింక, అన్నంలో పురుగులు రావడంతో విద్యార్థులు భోజనం చేసేందుకు నిరాకరించారు. దీనిపై విద్యార్థులు ట్రిపుల్‌ఐటీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సదరు పదార్థాలను తొలగించి తిరిగి భోజనం ఏర్పాట్లు చేశారు. భోజనం నాణ్యతపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేదని కొద్దిసేపు విద్యార్థులు నిరసన తెలిపారు.

టెండర్లలో పోటీ.. నాణ్యతలో రాజీ..

ఇంటిగ్రేటెడ్ ఇంజినీరింగ్ విద్యావిధానం అమలవుతున్న నూజివీడు ట్రిపుల్ ఐటీలో దాదాపు 6,600 మంది విద్యార్థులు రెసిడెన్షియల్ విధానంలో విద్యనభ్యసిస్తున్నారు. వీరికి అదనంగా శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి చెందిన మరో 1500 మంది విద్యార్థులకు పూర్తిస్థాయి క్యాంపస్ తయారు కాకపోవడంతో నూజివీడు క్యాంపస్‌లోనే వసతి పొందుతున్నారు. నూజివీడు క్యాంపస్‌లో వారికి ముగ్గురు కేటర్లు, శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీ వారికి ఒక కేటర్ భోజన సౌకర్యాలు అందిస్తుండగా మొత్తం ఎనిమిది డైనింగ్ హాళ్ల ద్వారా మెస్‌లు నడుస్తున్నాయి. చాలీచాలని మొత్తాలకు కేటర్లు పోటీపడి మెస్‌టెండర్లు వేయడంతో భోజన నాణ్యత నేతిబీరచందంగా మారుతోంది. మరోవైపు వారికి విడుదల చేయాల్సిన మెస్‌చార్జీలు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. దీంతో భోజన నాణ్యతపై చర్యలు తీసుకునేందుకు సైతం ఆర్జీయూకేటీ సిబ్బంది వెనుకాడుతున్నారనే ఆరోపణలున్నాయి. గతేడాది కూడా నూజివీడు ట్రిపుల్‌ఐటీలో విద్యార్థులు భోజన నాణ్యతపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ నిరసన తెలిపారు. అనంతరం నూతన మెస్‌ల ఏర్పాటుకు టెండర్లు పిలిచారు.. కొత్తగా వచ్చిన వారు కూడా టెండర్లు దక్కించుకునేందుకు పోటీపడి రోజుకు ఒక విద్యార్థికి రూ.89లకు కోట్ వేశారు. ఆ సొమ్ములోనే ప్రతిరోజూ పాలు, అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, పాలు, రాత్రి భోజన ఏర్పాట్లు చూడాలి. విద్యార్థులు ఆందోళన చేసిన సమయంలో తక్కువకు కోట్ చేయడం వల్ల ఇబ్బంది పడుతున్నామని కేటర్లు చెబుతున్నారు. అనంతరం గత ధరలకు అదనంగా రూ.5 పెంచుతూ మెస్‌టెండర్లు నిర్ణయించినప్పటికీ విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత అంతంతమాత్రంగానే ఉంది.



విద్యార్థులకు అందించిన చికెన్ కర్రీలో బొద్దింక; అన్నంలో కనిపిస్తున్న పురుగు

ఉద్యోగాల్లో 40 కోట్లు ఊదేశారు!

- 'నా ఎస్సీ.. ఎస్టీ.. బీసీ..'లకే జగన్ వెన్నుపోటు
- అంగన్వాడీ సూపర్‌వైజర్ పోస్టుల్లో చేతివాటం
- నియామకాల్లో బడుగుల రిజర్వేషన్లకు పాతర
- అందినకాడికి దోచేసిన అధికారులు, నేతలు

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

వైసీపీ సర్కారు ఉద్యోగాలిచ్చిన సంగతేమోగాని ఆ పేరు చెప్పి ఆ పార్టీ నేతలు నొక్కేసిందే ఎక్కువగా ఉందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంగన్వాడీ సూపర్‌వైజర్ల నియామకాల్లో సుమారు రూ.40 కోట్లు చేతులు మారాయని రాష్ట్ర వ్యాప్తంగా గగ్గోలు మొదలైంది. 'నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ...' అంటూ ఊదరగొట్టే జగన్, ఈ పోస్టుల్లో ఆ వర్గాలకు అందాల్సిన రిజర్వేషన్ ఫలాలు పూర్తిగా అందకుండా చేశారు. దీనివల్ల ఒక్క ఒంగోలు జోన్‌లోనే సుమారు 25మందికి పైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగుల అభ్యర్థులకు అన్యాయం జరిగిందని చెబుతున్నారు. గోదావరి జిల్లాకు చెందిన ఓ ఉద్యోగ సంఘం నేత చక్రం తిప్పి ఈ అడ్డగోలు వ్యవహారం నడిపారని ఆరోపణలు వస్తున్నాయి. సుమారు 2 వేల మంది నుంచి రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షలు చొప్పున వసూలు చేశారని తెలుస్తోంది. ఈ కుంభకోణం జరిగి రెండేళ్లవుతున్నా.. ఫిర్యాదు చేసేందుకు ఇప్పటికీ అంగన్వాడీ కార్యకర్తలు భయపడుతున్నారు. ఉన్నతాధికారులకు టార్గెట్ అవుతామని భయపడి అప్పట్లో ఫిర్యాదు చేయలేదు. అయితే, వైసీపీ పాలన దాదాపు ముగింపునకు వచ్చిన నేపథ్యంలో ధైర్యం చేసి కొంత మంది అభ్యర్థులు న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నారు. నియామకాల సమయంలో ఈ అడ్డగోలు వ్యవహారానికి అడ్డుపడుతున్నారన్న ఆగ్రహంతో అప్పట్లో మహిళా శిశు సంక్షేమశాఖ ఉన్నతాధికారినే బదిలీ చేశారు.

అసలేం జరిగిందంటే..

మహిళా శిశు సంక్షేమశాఖ 2022 సెప్టెంబరు 5న 560 ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు గ్రేడ్-2 సూపర్‌వైజర్ పోస్టుల నియామకం కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ నెల 18న రాతపరీక్ష నిర్వహించారు. సుమారు 20 వేల మంది పరీక్షకు హాజరయ్యారు. పదేళ్ల సర్వీసు నిండిన అంగన్వాడీ కార్యకర్తలు, కాంట్రాక్టు విధానంలో అప్పటికే పనిచేస్తున్న సూపర్‌వైజర్లు పరీక్ష రాసేందుకు అర్హులు. జోన్ల వారీగా వైజాగ్ జోన్ కింద 76 పోస్టులు, ఏలూరు 126, ఒంగోలు 142, కర్నూలు 216 పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించారు. వివాదంలో ఉండటంతో నియామకం అయిన తర్వాత కోర్టు ఆదేశాలతో 164 పోస్టులు నిలిచిపోగా మిగిలిన 396 పోస్టులను నింపారు. రాతపరీక్ష 45 మార్కులకు ఆబ్జెక్టివ్ ప్రశ్నాపత్రం, మరో 5 మార్కులు కోసం ఇంగ్లీషు ఎఫిషియెన్సీ టెస్ట్ నిర్వహించారు. మహిళా సంక్షేమశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ కన్వీనర్‌గా, ప్రాంతీయ కార్యాలయం ఉండే జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా కమిటీ వేసి మెరిట్ ఆధారంగా ఈ పోస్టులను భర్తీ చేశారు. ఇంగ్లీషు ఎఫిషియెన్సీ పరీక్షల తీరుపై విమర్శలు వచ్చాయి. నోటిఫికేషన్ ప్రకారం... ఇంగ్లీషులో నైపుణ్యం కలిగినవారి పర్యవేక్షణలో ఈ పరీక్ష నిర్వహించాలి. కానీ, అడ్డగోలుగా ప్రక్రియను పూర్తిచేశారు. ఇంగ్లీషు సంభాషణను (స్పీకింగు) వీడియో తీసి పంపాలని అభ్యర్థులకు చెప్పారు. అలా వచ్చిన వీడియోలను పరిశీలించి మార్కులు వేసి ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ టెస్ట్‌లో అధిక మార్కులు వచ్చిన వాళ్లకే ఉద్యోగం వస్తుందని రూల్ పెట్టారు. ఆ మార్కులు ఇచ్చేది తామేనంటూ అమ్యామ్యాలకు తెగబడ్డారు. గోదావరి జిల్లాలకు చెందిన ఓ ఉద్యోగ సంఘం నేత డబ్బులు వసూలు చేశారని ఆరోపణలు వచ్చాయి. కొన్ని చోట్ల వైసీపీ స్థానిక నేతలు, ఎమ్మెల్యేలు, కొన్ని చోట్ల మంత్రులు సైతం డబ్బులు తీసుకుని ఈ పోస్టులకు సిఫారసులు చేసినట్లు సమాచారం.

రిజర్వేషన్ అమల్లో అన్యాయం..

అధికారులు పోస్టుల నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేయడంలో తప్పులు చేశారు. మెరిట్ పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు సైతం రిజర్వేషన్ల కేటగిరీనే వర్తింపజేశారు. ఉదాహరణకు రాత పరీక్ష, ఇంగ్లిషు ఎఫిషియెన్సీ టెస్టు కలిపి మొత్తం 50 మార్కులకు పరీక్ష జరిగితే చెన్ను అనూరాధ 44.75 మార్కులు, యడ్లపల్లి ఉమాదేవి 44.50 మార్కులు తెచ్చుకున్నారు. అయినా, వారిని ఈడబ్ల్యూఎస్ కేటగిరీ కిందే పరిగణించారు. అదే విధంగా 44.75 మార్కులు పొందిన పందుల సలోమి, 44.50 మార్కులు పొందిన కాటూరి ప్రసన్నకుమారి ఎస్సీ కేటగిరిలో ఉన్నారు. వారిని మెరిట్ ఆధారంగా ఎంపిక చేయకుండా రిజర్వేషన్ల కేటగిరీ కింద భర్తీ చేశారు. రిజర్వేషన్ ప్రక్రియను కచ్చితంగా అమలు చేసి ఉంటే మరికొన్ని పోస్టులు ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు దక్కేవ అంటున్నారు. మరోవైపు, ఓపెన్ కేటగిరీలో మంచి మెరిట్ సాధించిన అభ్యర్థులకు కూడా చాలాచోట్ల అన్యాయం జరిగినట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మెరిట్ అభ్యర్థులకు ముందువరుసలో ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉండగా, ఉద్యోగ సంఘం నేతకు డబ్బులు కట్టినవారికీ, స్థానిక వైసీపీ నేతలతో చెప్పించుకున్నవారికీ పెద్దపీట వేసినట్టు కొందరు బాధిత అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. వారంతా న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నారు.



మాతృభాషను కాపాడుకోవాలి

- ఎంతకీర్తి గడించినా మూలాలు మరవొద్దు
- యువతకు సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ సూచన
- 'ఎన్టీఆర్‌కు భారతరత్న' ఉద్యమానికి మద్దతు ప్రకటన

ఖమ్మం, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎంత ఉన్నతస్థానానికి వెళ్లినా, ఎంత కీర్తి గడించినా మూలాలు మరచిపోకూడదని సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. యువత సామాజిక స్పృహ కలిగి ఉండాలని, మాతృభాష, సంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన అభిమానులు ఖమ్మంలో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి భార్య శివమాలతో కలిసి ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సమాజాభివృద్ధి జరగకపోతే ధనికులకు, పేదలకు మధ్య వ్యత్యాసాలు పెరిగి ఆకలి, అశాంతి పెరుగుతాయన్నారు. ఖమ్మం జిల్లాతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు ప్రజల కీర్తి పతాకాన్ని ఎర్రకోటపై ఎగురవేసిన వ్యక్తి జస్టిస్ ఎన్వీ రమణ అని కొనియాడారు. టీడీపీ రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రప్రసాద్ మాట్లాడుతూ విలువలతో కూడిన న్యాయవ్యవస్థ నిర్వీర్యం కాకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వ్యక్తిజస్టిస్ ఎన్వీ రమణ అని పేర్కొన్నారు. అలాగే, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీ నామా నాగేశ్వరరావు ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోయినా తమ సందేశాలను పంపారు. ఖమ్మం కమ్మ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్నెని రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్వీ రమణ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ తాతామధు తదితరులు పాల్గొన్నారు.



సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ దంపతులను సన్మానిస్తున్న టీ మంత్రి తుమ్మల

'ఎన్టీఆర్‌కు భారతరత్న' సంతకాల సేకరణకు సంఘీభావం

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలనే డిమాండ్‌తో ఆయన అభిమానులు చేపట్టిన రాష్ట్రపతికి పోస్టు కార్డు కార్యక్రమానికి సుప్రీం కోర్టు పూర్వ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ సంఘీభావం తెలిపారు. పోస్టు కార్డుపై జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు సంతకాలు చేసి దానిని రాష్ట్రపతికి పోస్ట్ చేశారు.



దహనం అవుతున్న తుఫాన్ వాహనం, ద్విచక్రవాహనం

పోలీసు స్టేషన్‌లో అగ్నిప్రమాదం

- దహనమైన వాహనాలు.. ● పోలీసుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం ?

నరసరావుపేట, మార్చి 10: నరసరావుపేట రూరల్ పోలీసు స్టేషన్ అవరణలో ఆదివారం అగ్ని ప్రమాదం జరిగింది. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు దహనమయ్యాయి. ఒక జీపు, ద్విచక్రవాహనం అగ్నికి ఆహుత య్యాయి. పోలీసుల నిర్లక్ష్యం వలనే ఈ ప్రమాదం జరిగిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మునిసిపల్ రైతుబజారు స్థలాన్ని పోలీసుస్టేషన్ అవ రణగా వినియోగించుకుంటున్నారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వహనాలను ఇక్కడ ఉంచారు. స్టేషన్ పక్కన ఉన్న చెత్తకు నిప్పు అంటుకుంది. దీనిని పోలీసులు గమనించకపోవడంతో మంటలు వాహనాలకు అంటుకున్నాయి. రెండు వాహానాలు పూర్తిగా దహనమయ్యాయి. ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా ప్రాంతానికి వచ్చి మంటలను ఆర్పి వేశారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలోనే ఇంకా అనేక వాహనాలు ఉన్నాయి. సకాలంలో మంటలు ఆర్పివేయడంతో పెద్ద ప్రమాదం తప్పిపోయింది.

మట్టి పాలవుతున్న వాహనాలు .. రూరల్‌స్టేషన్ అవరణలో వివిధ కేసుల్లో సీజ్‌చేసిన వాహనాలు పదుల సంఖ్యలోనే ఉన్నాయి. ఎన్నోనెలలు ఆరు బయట పడేయడంతో అవి మట్టి పాలవుతున్నాయి. సీజ్ చేసిన వహనాలకు రక్షణ కల్పించాల్సిన పోలీసుశాఖ వాటివిషయంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. పోలీసులకు పట్టుబడితే వాహనంపై ఆశలువదుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అగ్నిప్రమాదంలో దహనమైన వాహానాలకు సంబంధించిన యజమానులకు పోలీసుశాఖ పరిహారం చెలించాల్సి ఉంటుందంటున్నారు. ప్రమాదంలో రూ.6 లక్షల మేర నష్టం వాటిల్లి ఉంటుందని అంచానా.




గుంటూరు రైల్వేస్టేషన్‌లో రైలు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణీకులు

గుంటూరు రైల్వేస్టేషన్ రైళ్లలో రద్దీ


గుంటూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ఒకవైపు వైసీపీ సిద్ధం సభకు ఆర్టీసీ బస్సులన్నీ వెళ్లిపోవడం... మరోవైపు గుడారాల పండగకు వచ్చిన యాత్రీకులు తిరుగుముఖం పట్టడంతో ఆదివారం రైళ్లు రద్దీగా మారాయి. దీనికి తోడు రెగ్యు లర్‌గా ప్రయాణించే 12రైళ్లను రైల్వేశాఖ ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ మెయిన్‌టెనెన్స్ పనుల పేరుతో రద్దు చేయడం కూడా రద్దీగా కారణంగా మారింది. ఆదివారం సాయంత్రం విజయవాడ- లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ విజయవాడలోనే ఫుల్ అయిపోయి గుంటూరు రైల్వేస్టేషన్‌కు చేరుకోగా అందులో ఎలాగోలా కాలుపెట్టి హైదరాబాద్ వెళ్లేందుకు వందలసంఖ్యలో ప్రయాణీకులు ఎక్కారు. దీంతో రిజర్వ్‌డ్ బోగీలు జనరల్ బోగీలను తలపించాయి. అడుగు తీసి అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొంది. నరసరావుపేట మార్గంలో ప్రయాణించే తిరుపతి, కాచీగూడ, హుబ్లీ, బెంగళూరు రైళ్లలోనూ రద్దీ తలెత్తింది.

పసిడి పంటగా పసుపు!



- క్వింటాల్ రూ.15 వేలకు చేరువగా ధర
- పదమూడేళ్ల తర్వాత రూ.13 వేలు దాటిన వైనం
- రూ.17 వేలు పెరగవచ్చని నిపుణుల అంచనా..
- విక్రయానికి త్వరపడుతున్న సాగుదారులు

దుగ్గిరాల, మార్చి 10: పసుపు క్వింటాల్ ధర రూ.15 వేలకు చేరువవుతుండటంతో అన్నదాత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత వారంలో అత్యధికంగా క్వింటాల్ ధర రూ.13,900 వరకూ పలికింది. 2010లో రికార్డుస్థాయిలో క్వింటాల్ రూ.16 వేలు పలికింది. నానాటికి తగ్గుతూ గతేడాది వరకూ క్వింటాల్ రూ.4,500 వేలకు మించి ధర పలకలేదు. ప్రస్థుతం బయటి మార్కెట్‌లో ఇప్పటికే క్వింటాల్‌కు



దుగ్గిరాల యార్డులో అమ్మకానికి సిద్ధం చేసిన పసుపు రాసులు

రూ.14,500 వరకూ పలుకుతోంది. దీంతో సంప్రదాయ పంటగా సెంటిమెంట్‌గా పసుపు సాగును కొనసాగించిన రైతులు పెరిగిన ధరతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

స్థానిక పసుపు మార్కెట్ యార్డులో గతేడాది వరకూ 1000 బస్తాల పసుపు విక్రయాలు మొత్తం మీద నెల రోజులు కూడా జరగలేదంటే అతిశయోక్తిలేదు. కాగా గతేడాది డిసెంబర్ నుంచి ధర పెరుగుతుండటంతో విక్రయాలు గణనీయంగా పెరిగాయి. ధర పెరుగుదల ఇదేవిధంగా కొనసాగితే క్వింటాల్ రూ.17 వేల వరకూ చేరుకోవచ్చునని విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పుడిప్పుడే పసుపు రైతులు పంటను తవ్వడం ప్రారంభిస్తున్నారు. మార్కెట్‌కు కొత్త పసుపువస్తే ధరలు తగ్గుతాయేమోనన్న భయంతో త్వరితగతిన తమ పంటను యార్డుకు తీసుకువచ్చి విక్రయించేందుకు రైతులు పూనుకుంటున్నారు. ప్రస్తుతం దుగ్గిరాల మార్కెట్‌యార్డు పరిధిలో యార్డు, సెంట్రల్ వేర్‌హౌస్, ఇతర కోల్డ్ స్టోరేజిలలో కలిపి దాదాపు లక్ష బస్తాల వరకూ పసుపు నిల్వలున్నాయని చెబుతున్నారు. కొత్త పసుపు యార్డుకు వచ్చిన ప్పటికీ ప్రస్తుతం మార్కెట్ డిమాండ్‌కు సరిపడా సరుకువచ్చే అవకాశంలేదని చెబుతున్నారు. ఈనేపథ్యంలో ధర మరింత పెరగ వచ్చునని రైతులు ఆశాభావంతో ఉన్నారు.

దేశవ్యాప్తంగా వివిధమార్కెట్లలో పసుపు ధరలు ..

మహారాష్ట్రలోని శాంగ్లిలో పసుపు క్వింటాల్‌ధర రూ.17,600, తమిళనాడు ఈరోడ్‌లో క్వింటాల్ రూ.17,400, కడపలో క్వింటాల్ ధర రూ.14,100, నిజామాబాద్ మార్కెట్ క్వింటాల్ రూ.15,325 వరకూ పలుకుతున్నాయి.

ఎమ్మెల్యే బొల్లా .. తంగిరాల డ్యామ్ ఎక్కడ ?

- గత ఎన్నికల్లో గెలిచేందుకు అడ్డగోలు హామీలు
- మోసం చేసిన బ్రహ్మనాయుడుని ప్రజలు నిలదీయండి
- టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు
- గుండ్లకమ్మ నదిపై డ్యామ్ వెతుకుతూ వినూత్న నిరసన

నూజెండ్ల, మార్చి 10 : 'గుండ్లకమ్మ నదిపై తంగిరాల వద్ద డ్యామ్ కట్టడమే నా ఆశయమని గత ఎన్నికల సందర్భంలో ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బొల్లా.. తంగిరాల డ్యామ్ ఎక్కడ?' అంటూ టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనే యులు ప్రశ్నించారు. అడ్డగోలు హామీలతో మోసం చేసిన ఎమ్మెల్యే బ్రహ్మనాయుడుని గ్రామాల్లోకి రానీయకుండా పొలమేరల వద్దే నిలవేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఆదివారం మండలంలోని తంగిరాల సమీపంలో గుండ్లకమ్మ నది పై ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నిర్మిస్తానన్న 'డ్యామ్‌ను వెతుకు దాం' అనే వినూత్న నిరసన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు టీడీపీ, జనసేన నాయకులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో మోస పూరిత హామీలిచ్చి నెరవేర్చని ఎమ్మెల్యే బొల్లా నిజ స్వభావాన్ని ప్రజలకు తెలియజేసేందుకే ఈనిరసన కార్యక్ర మాన్ని చేపట్టామన్నారు. రైతులకు, వినుకొండ ప్రజలకు ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు చేసిన అన్యాయాలు, అక్రమాలపై ధ్వజమెత్తారు. గత ప్రభుత్వపాలనలో రూ.640కోట్లు వాటర్‌గ్రిడ్ నిధులు మంజూరు కాగా కాంట్రాక్టర్ల నుంచి 25 శాతం కమిషన్‌ను బ్రహ్మనాయుడు



డ్యామ్ ఎక్కడా అని వెతుకుతున్న జీవీ ఆంజనేయులు, టీడీపీ, వైసీపీ నేతలు

డిమాండ్ చేయటంతో వారు పారిపోయారన్నారు. మీ ఎన్నికల హామీలపైన వంద పరిశ్రమలు, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఇంజనీరింగ్ కళాశాలలు వినుకొండ ప్రాంతంలో ఎక్కడ ఉన్నాయన్నాయని ప్రశ్నించారు. కంభంపాడు, ఉప్పలపాడు, ములకలూరు గ్రామాల్లోని భూములకు సాగునీరు అందించేందుకు ఐదు లిఫ్ట్ ఇరిగేషన్‌లు మంజూరైనా ఎందుకు నిర్మించలేదని నిలదీశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యంగా అన్ని గ్రామాలకు రక్షిత తాగునీరు అందిస్తామన్నారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానం ద్వారా, వరికపుడిసెల ప్రాజెక్టు నిర్మాణంతో వినుకొండ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. పేదలకు, రైతులకు అండగా ఉంటా మన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ముంద్రు సుబ్బారావు, ఎం మురళీకృష్ణయాదవ్, వీ.పేరయ్య, సోమేపల్లి బ్రహ్మయ్య, గంగినేని చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రావుల మల్లేశ్వరరావు, మేదరమెట్ల అనీల్ కుమార్, నిడమానూరి శ్రీను, చింతా ఆదిరెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడండి



జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

- రానున్న ఎన్నికల్లో వైసీపీ నేతలను ఇంటికి సాగనంపండి
- టీడీపీ, జనసేన బాపట్ల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన

బాపట్ల, మార్చి10 : వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడేం దుకు, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఆ పార్టీ నేతలను చిత్తుగా ఓడించి ఇంటికి సాగనంపాలని టీడీపీ, జనసేన బాపట్ల నియోజక వర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ పిలుపునిచ్చారు. బాపట్ల నియోజకవర్గం నుంచి హైదర్‌బాద్ వెళ్ళి అక్కడ నివాసం ఉంటున్న బాపట్ల నియోజకవర్గ వాసులతో ఆదివారం నరేంద్రవర్మ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. హైదరాబాద్, మియాపూర్ ప్రాంతంలో నిర్వహించిన ఈసమావేశంలో టీడీపీ, జనసేన నేతలతో పాటు ఆయా ప్రాంతాలలో ఉంటున్న 1500 మంది బాపట్లవాసులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి సమావేశాన్ని ప్రారంభించిన నరేంద్రవర్మ మా ట్లాడుతూ.. బాపట్ల భవిష్యత్తు కోసం టీడీపీకి ఓటు వేసి తనను గెలి పించాలని కోరారు. రాబోయే 5 సంవత్సరాలు ఒక మంచి వ్యక్తికి ఓటువేశాం అనేలాచేస్తానని, అవినీతిలేని పాలనతో ప్రజలకు సుపరి పాలన అందిస్తానని వేగేశన హామీనిచ్చారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉంటున్న బాపట్ల నియోజకవర్గ వాసులంతా ఎన్నికల సమయంలో బాపట్లకు వచ్చి తనకు ఓటువేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంక టశివన్నారాయణ, రాష్ట్ర తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షుడు పొద పాటి తేజస్విని, వేగేశన రాధాకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

జనసైనికులపై వైసీపీ మూక దాడి

- మహాశివరాత్రి తిరునాళ్ళలో ప్రభల అడ్డగింత
- ఆపై కర్రలతో దాడి .. ఆరుగురికి తీవ్ర గాయాలు
- ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులు

చెరుకుపల్లి, అమృతలూరు, మార్చి 10: రాష్ట్రంలో జనసేన, టీడీపీ కూటమిని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు దాడులకు ప్రేరేపిస్తు న్నారనటానికి ఇది ఒక నిదర్శనం. మహాశివరాత్రి సందర్భంగా మ ండలంలోని పొదిలివారం గ్రామానికి చెందిన జనసైనికులు గోవాడ తిరునాళ్ళకు ప్రభలతో వెళ్ళగా ప్రభను శ్రీబాల కోటేశ్వరస్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న సమయంలో వైసీపీకి చెందిన వారు వారి ప్రభలతో జనసేన ట్రాక్టర్‌లకు అడ్డు తగిలారు. ఆ క్రమంలో జన సైనికులు వైసీపీ శ్రేణులకు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా వారు వినిపించుకోలేదు. పరుష పదజాలంతో మాట్లా డుతూ, కర్రలతో జనసైనికులపై దాడిచేశారు. వైసీపీ మూకల దాడిలో జనసేనపార్టీకి చెందిన వారికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసు పికెట్‌కు కూతవేటు దూరంలో ఘర్షణ జరుగుతున్నా పోలీ సులు చూస్తుండి పోయారని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ



వైసీపీ నాయకుల దాడిలో గాయపడిన జనసైనికులు

దాడిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. అనంతరం తమ పై దాడిచేసిన వారిని గుర్తించేందుకు బాధితులు దాడికి పాల్పడిన వారి గ్రామాలకువెళ్ళగా 'మాపై ఫిర్యాదుచేసి మమ్మలను గుర్తించేం దుకు మా గ్రామానికే వస్తారా' అంటూ వైసీపీ కార్యకర్తలు అసభ్య పదజాలంతో దూషిస్తూ గ్రామానికి వచ్చిన జనసైనికులపై కర్రలతో దాడి చేసి కొట్టారు. ఈఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని బాధితు లను చికిత్స నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. జరి గిన రెండు ఘటనలపై ఇరు పార్టీలవారి ఫిర్యాదలను స్వీకరించి విచారణ చేపట్టి, చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ సురేష్ తెలిపారు.

బాలుడికి మద్యం తాగించిన బెల్టుషాపు నిర్వాహకులు

నరసరావుపేటరూరల్, మార్చి 10: మండలంలోని అచ్చెమ్మపాలెం గ్రామానికి చెందిన శ్రీనివాసరావు రెండేళ్ళ బాలుడికి, వారి ఇంటి ప్రక్కన బెల్టుషాపు నిర్వహకులు మద్యం తాపాడు. రెండు రోజులుగా బాలుడు మత్తులో ఉండటాన్ని గుర్తించి ఆస్పత్రికి తరలించామని బాలుడి తల్లిదండ్రులు తెలిపారు. ఈ ఘటనపై నరసరావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇంటి పక్కనే మద్యం బెల్టుషాపు గంజాయి విచ్చవిడిగా అమ్ముతున్నారని పోలీసులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇంటిపక్కనే మద్యం విక్రయిస్తుండటంతో తమకు ఇబ్బంది ఉందన్నారు. తన రెండేళ్ళ కుమారుడికి మద్యం తాగించిన వారిపై చర్యలు చేపట్టాలని బాధి తులు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై నరసరావుపేటరూరల్ ఎస్‌ఐ రోశయ్యను వివరణకోరగా అచ్చెమ్మపాలెం గ్రామానికి చెందిన శ్రీని వాసరావుకు, అదే గ్రామానికి చెందిన కుంచాల రత్నకుమారికి ఆర్థిక లావాదేవిల విషయంలో కొంత కాలంగా వివాదం నడుస్తుందన్నారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసరావు కుమారుడికి మద్యం తాగించారని ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ ఫిర్యాదుపై గ్రామంలో విచారించగా చిన్నారికి మద్యం తాగించలేదని విచారణలో తేలిందన్నారు.

సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ ఔరంగబాద్ వరకు పొడిగింపు

- రేపల్లె - సికింద్రాబాద్ డెల్టా ఎక్స్‌ప్రెస్ వికారబాద్ వరకు ..
- ఉత్తర్వులు జారీ చేసిన రైల్వే శాఖ

గుంటూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): నిత్యం ఉదయం గుంటూరు నుంచి బయలుదేరి నరసరావుపేట మార్గంలో ప్రయాణించి రాత్రికి సికింద్రాబాద్ చేరుకొనే ఎక్స్‌ప్రెస్‌ని ఔరంగబాద్ వరకు పొడిగిస్తూ రైల్వే శాఖ ఉత్తర్వులు వెలువరించింది. నెంబరు. 17253 గుంటూరు - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ జూన్ 30వ తేదీ నుంచి గుంటూరు - ఔరంగబాద్ ఎక్స్‌ప్రెస్‌గా మారుతుంది. ఈ రైలు ఆ తేదీ నుంచి ఉదయం 7.10కి బయలుదేరి రాత్రి 10 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకొంటుంది. అనంతరం 10.10కి బయలుదేరి బేగంపేట, సనత్‌నగర్, హఫీజ్‌పేట, లింగంపల్లి, బీదర్ మీదగా మరుసటి రోజు మధ్యాహ్నం 1.20కి ఔరంగబాద్ చేరుకొంటుంది. నెంబరు. 17254 ఔరంగబాద్ - గుంటూరు రైలు జూలై 1వ తేదీ నుంచి నిత్యం సాయంత్రం 4.15కి బయలుదేరి మరుసటి రోజు రాత్రి 9.30కి గుంటూరు చేరుకొంటుంది. దీని వలన నరసరావుపేట, వినుకొండ పరిసర ప్రాంతాల ప్రయాణీకులకు ఔరంగబాద్ రైల్ కనెక్టివిటీ అందుబాటులోకి వస్తుంది. అక్కడికి సమీపంలోనే గృస్నేశ్వర్ జ్యోతిర్లింగం ఉండటంతో శివభక్తులకు ఉపయోగకరంగా ఉంటుంది. అలానే షిర్డికి అక్కడి నుంచి చేరుకోవచ్చు. కాగా నెంబరు. 17626 రేపల్లె - సికింద్రాబాద్ డెల్టా ఎక్స్‌ప్రెస్‌ని వికార బాద్ వరకు పొడిగించారు. ఈనెల 13వతేదీ నుంచే ఈ రైలు రాత్రి 10.40కి బయలు దేరి మరుసటి రోజు ఉదయం 7.15కి సికింద్రాబాద్‌కు చేరుకొని 7.30కి బయలుదేరి 9.40కి వికారబాద్ చేరుకొంటుంది. దీనివలన లింగంపల్లి పరిసర ప్రాంతాల్లో నివసించే ఇక్కడి ప్రయాణీకులకు ఉపయోగకరంగా ఉంటుంది.

ప్రస్తుతం కాకినాడపోర్టు- చెంగలపట్టు మధ్యన న్యూగుంటూరు మీదగా రాకపోకలు సాగిస్తున్న సర్కారు ఎక్స్‌ప్రెస్ వారంలో మూడు రోజుల పాటు పుదుచ్చేరి వరకు పొడిగించారు. నెంబరు. 17644 కాకినాడపోర్టు - పుదుచ్చేరిగా మారనున్న సర్కారు ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 13వ తేదీ నుంచి ప్రతీ ఆది, బుధ, గురువారంలలో పుదుచ్చేరి వరకు ప్రయాణిస్తుంది. 15వ తేదీ నుంచి సోమ, మంగళ, శుక్ర, శనివారంలలో మాత్రం చెంగలపట్టు వరకే ప్రయాణిస్తుంది. నెంబరు 17643 చెంగలపట్టు - కాకినాడ పోర్టు రైలు ఈ నెల 16 నుంచి మంగళ, బుధ, శని, ఆదివారంలలో సాదారణంగా ప్రయాణిస్తుంది. 14వ తేదీ నుంచి ప్రతీ సోమ, గురు, శుక్రవారంలలో పుదుచ్చేరి నుంచి కాకినాడ పోర్టుకు బయలుదేరుతుంది. ఈ మార్పులను ప్రయాణీకులు గమనించాలని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో సీహెచ్ రాకేష్ తెలిపారు.

మహిళ దారుణ హత్య

- నిందితుడితో వివాహేతర సంబంధం.. సహజీవనం
- మనస్పర్థల నేపథ్యంతో కత్తితో పొడిచి దారుణంగా హత్య..

గుంటూరు(కార్పొరేషన్), మార్చి 10: గుంటూరు నగరం, కాకాని రోడ్డులోని షాప్ ఎంప్లాయిస్ కాలనీలో ఆదివారం ఓ మహిళ దారుణహత్యకు గురైంది. పాత గుంటూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజమండ్రి సమీపం లోని దేవరపల్లి గ్రామానికి చెందిన కొమవరపు మరియమ్మ అలియాస్ ఆశ (30) అనే మహిళకు వివాహం జరిగింది. ఆమెకు ముగ్గురు సంతానం ఉన్నారు. ఆరునెలల క్రితం ఆశ రాజమండ్రి నుంచి గుంటూరు వచ్చి నివాసం ఉంటుంది. ఈ క్రమంలో ఆశాకి రాపాక దుర్గారావు అనే వ్యక్తితో పరిచయ మైంది. ఆ పరిచయం వారి మధ్య వివాహేతర సంబంధానికి దారి తీసింది. దీంతో దుర్గారావుతో సహజీవనం చేస్తూ వస్తుంది. వారి మధ్య మనస్పర్థలు ఏర్పడటంతో ఇటీవల కొంత కాలం నుంచి ఘర్షణ పడుతూ వస్తున్నారు. శని వారం మధ్యాహ్నం ఆశ దుర్గారావుతో దురుసుగా వ్యవహరించడంతో అతను కోపోద్రిక్తుడయ్యాడు. దీంతో ఆదివారం తెల్లవారుజామున ఆశ ఉంటున్న షాప్ ఎంప్లాయిస్ కాలనీకి వెళ్లి ఆమెతో గొడవ పడ్డాడు. ఈ క్రమంలో తన వెంట తెచ్చుకున్న కత్తితో ఆశను దారుణంగా పొడిచి హత్యచేశాడు. సమా చారం అందుకున్న పాత గుంటూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం ఆశ మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించారు. హత్యకు పాల్పడింది ఆమెతో సహజీవనం చేస్తున్న దుర్గారావుగా గుర్తించి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పాత గుంటూరు సీఐ రమేష్ బాబు తెలిపారు.



వైసీపీ శ్రేణులను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రాష్ట్రాభివృద్ధి టీడీపీ, జనసేనలతోనే సాధ్యం

- రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రేపల్లె, మార్చి 10: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలంటే టీడీపీ, జనసే నలతోనే సాధ్యమని రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆది వారం రేపల్లె పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో రేపల్లె మండలం, నల్లూరు పాలెం గ్రామానికి చెందిన నిజాంపట్నం మండలం ప్రజ్ఞం గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు పలువురు టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే అనగాని వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ.. అధికార పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన అంతిమ రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిదే విజయమ న్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమన్నారు. ప్రతి కార్యకర్త టీడీపీకి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పంతాని మురళీధరరావు, రాష్ట్ర కార్యదర్శి గూడ పాటి శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి తాతా ఏడుకొం డలు, నల్లపాటి యల్లయ్య, సత్యన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న కృష్ణ

మనస్మృతికి వ్యతిరేకంగా పోరాడుదాం

- అగ్రకులాధిపత్య, పితృస్వామ్య భావజాలాన్ని ఖండించండి
- సావిత్రీబాయిపూలే వర్ధంతి సభలో కేఎన్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ

గుంటూరు, మార్చి10: అగ్రకులాధిపత్య, మనువాద, పితృస్వామ్య, భావజా లానికి వ్యతిరేకంగా పోరాడటమే సావిత్రిబాయి పూలేకిచ్చే ఘనమైన నివాళి అని కుల నిర్మూలన పోరాట సమితి (కేఎన్‌పీఎస్) రాష్ట్ర కార్యదర్శి కే. కృష్ణ అన్నారు. రాష్ట్ర కేఎన్‌పీఎస్ ఆధ్వర్యంలో గుంటూరు, సీపీఎం కార్యాలయంలో ఆదివారం ఆధునిక భారతదేశ తొలితరం మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రస్థాయి మహిళా చైతన్య సదస్సు నిర్వహించారు. కావలి జయమ్మ అధ్యక్షతన 'మహిళలు - మనస్మృతి' అంశంపై నిర్వహించిన ఈ సమావేశంలో మానవ వికాస వేదిక జాతీయ అధ్యక్షుడు బీ. సాంబశివరావు మాట్లాడుతూ మనస్మృతి ద్వారా పీడిత కులాల ప్రజలను ముఖ్యంగా మహిళలను చదువుకు, సంపదకు, ఆస్తికి, ఆయుధా నికి, దూరంగా పెట్టిన బ్రాహ్మణవాద భావజాలానికి వ్యతిరేకంగా సావిత్రీ బాయి పూలే నిలిచారన్నారు. నిత్యం అన్యాయానికి అణిచివేతకు దోపిడీ, దౌర్జన్యాలకు గురవుతున్న అంటరాని మహిళలకు విద్య అవసరమని గుర్తించి విద్య నేర్పిన మహా మనిషి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. రెండవ అంశంగా దుడ్డు కుసుమకుమారి అధ్యక్షతన 'సామాజిక ఉద్యమాలు - శ్రామిక మహిళల పాత్ర' అంశంపై విప్లవ రచయితల సంఘం రాష్ట్ర నేత సీఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ జ్యోతిరావు, సావిత్రిబాయి పూలేల ప్రేరణతో శ్రామిక మహిళలు తమ హక్కుల కోసం ప్రాణాలకు తెగించి ముందుండి నాయకత్వం వహిస్తూ వీరోచితంగా పోరాడుతున్నారని కొనియాడారు. కార్య క్రమంలో కేఎన్‌పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దుడ్డు వెంకటరావు, కోశాధికారి కావలి బాలయ్య, కార్యవర్గ సభ్యులు, పీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజాకళామండలి కళాకారులు సాంస్కృ తిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



తుళ్ళూరు రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు , రైతులు

ఆంధ్రుల ఆకాంక్ష 'అమరావతి'

- 1545 వ రోజుకు రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, మార్చి 10: రాష్ట్రంలో ఎక్కడా చూసిన అభివృద్ధి లేదు కాని పేద మధ్య తరగతి ప్రజలపై సీఎం జగన్‌రెడ్డి పన్నుల బాదుడు తప్పటం లేదని రాజధాని అమరావతికి 33 వేల ఎకరాలు త్యాగంచేసిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు మంగళవారం నాటికి 1545వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు ధర్నా శిబిరాల నుండి మాట్లాడుతూ.. సీఎం జగన్‌రెడ్డి హైకోర్టు తీర్పును పరిగణలోకి తీసుకొని మూడు రాజధానుల అంశానికి స్వస్తి పలకాలన్నారు. అభివృద్ధి చేయాలని ఉంటే ప్రత్యేక హోదా తీసుకురావాలన్నారు. సొంత ప్రయోజనాల కోసం మూడు రాజధానులంటు న్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా సీఎం జగన్‌రెడ్డి రాష్ట్ర ఏకైక రాజ ధానిగా అమరావతిని ప్రకటించి అభివృద్ధిని కొనసాగించాలన్నారు. అమరా వతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. రాజధాని 29 గ్రామాలతో పాటు మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాలలో ఆందోళనలు కొనసాగాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.33 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	116, 124,135
చికెన్ విత్ స్కిన్	218.00
చికెన్ స్కిన్ లెస్	228.00


మాదలలో ర్యాలీగా వస్తున్న కన్నా లక్ష్మీనారాయణ, లావు శ్రీకృష్ణదేవరాయలు

అన్ని వర్గాలను మోసం చేస్తున్న సీఎం జగన్

● మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ

ముప్పాళ్ల మార్చి 10: జగన్ నోటి నుంచి వచ్చేవన్నీ అసత్యాలే.. చేస్తున్న ప్రసంగం మొత్తం ప్రజలను మభ్యపెట్టడమేనని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని మాదలలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, కన్నా లక్ష్మీనారాయణలు కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు, నాయకులు వందకు పైగా ట్రాక్టర్లతో సత్తెనపల్లి కన్నా కార్యాలయం నుంచి ర్యాలీగా ఎన్నికల ప్రచారానికి మాదలకు తీసుకువచ్చారు. కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జగన్ వందల కోట్లు ప్రజల సొమ్ము ఖర్చు చేస్తూ అధికార దుర్వినియోగంతో సభలు పెట్టి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాలు మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ముందుగా గ్రామంలోని తెలుగు మహిళలు, వీర మహిళలు కన్నా, శ్రీకృష్ణదేవరాయలకు హారతులిచ్చారు. నాయకులు గజమాలలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు, రావిపాటి మదుబాబు, గోగినేని కోటేశ్వరరావు, రావిపాటి నానయ్య, ఆళ్ల సాంబయ్య, సర్పంచులు చంద్రశేఖర్, పోలూరి యలమంద, దరువూరి శ్రీనివాసరావు, గుంటూరు సుబ్బారావు, తెల్లజర్ల వెంకటేశ్వర్లు, రాయిడి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, ఉగ్గం యలమందరావు, అత్తోట వెంకటకృష్ణ, పాతూరి అయోధ్య, జనసేన ఎంపీటీసీ రామారావు, పఠాన్ లీలాఫర్, గంగారాం ఖాశిం, మాభు సుభాని, క్రిష్టిపాటి, నారాయణ, కందుల మనోజ్, నాగులా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పట్టణం నుంచి భారీ ర్యాలీ...

సత్తెనపల్లి, మార్చి 10 : మాదలలో ఆదివారం రాత్రి జరిగిన ఎన్నికల ప్రచారానికి సత్తెనపల్లి పట్టణంలోని కన్నా కార్యాలయం వద్ద నుంచి వంద ట్రాక్టర్లు, వంద కార్లు, వంద బైక్‌లతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ర్యాలీగా బయలు దేరారు. ఈ ర్యాలీకి కన్నా జెండా ఊపి ప్రారంభించారు.

బస్సు ఎక్కాలంటే బిర్యాని ప్యాకెట్ ఉంటేనే !

● సిద్ధం సభకు మందు, బిర్యాని ప్యాకెట్లతో వైసీపీ శ్రేణులు

పిడుగురాళ్ల, గురజాల టౌన్, మార్చి 10 : మేదరమెట్ల సమీపంలో సీఎం జగన్ సిద్ధం సభకు పల్నాడు ప్రాంతం నుంచి వైసీపీ శ్రేణులు కార్యకర్తలను ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల ద్వారా తరలించారు. మందు, బిర్యాని ప్యాకెట్‌తో ఒక్కొక్కరిని బస్సు ఎక్కించినా ఎక్కువ చోట్ల సగం సీట్లతోనే బస్సులన్నీ ఖాళీగా వెళ్లాయి. పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచవరం, గురజాల మండలాల పరిధిలోని ప్రతి గ్రామం నుండి సిద్ధం సభకు బస్సులను ఏర్పాటు చేసినా మధ్యాహ్నం వరకు బస్సులు కదలలేదు. పిడుగురాళ్ల, దాచేపల్లి, కొండమోడు ప్రాంతాలలో బస్సులు రహదారి పక్కన, పెట్రోలు బంకుల వద్ద నిలిపి బిర్యాని తిని మందు తాగేస్తూ మధ్యాహ్నం వరకు గడిపారు. గ్రామాలలో, పట్టణాలలో సిద్ధం సభకు రావాలంటూ వైసీపీ శ్రేణులు కోరుతున్నా కొందరు మాత్రమే బస్సు ఎక్కడంతో ఎక్కువ శాతం బస్సులన్నీ సగం సీట్లు కూడా నిండకుండానే సిద్ధం సభకు వెళ్లడం జరిగింది.

కార్మికుల భద్రత, ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి

దాచేపల్లి, మార్చి 10 : కార్మికుల భద్రత, ఆరోగ్యంపై ప్రాధాన్యత ఇవ్వాలని పల్నాడు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.రాంబాబు అన్నారు. దాచేపల్లి మండలం గామాలపాడు శివారులోని ఆంధ్రాసిమెంట్స్‌లో ఆదివారం 53వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి హెల్మెట్ ధరించాలని కోరారు. దుర్గా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, రక్షణకు సంబంధించిన నాటికలు అలరించాయి. క్విజ్, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాలలో సుబ్బారెడ్డి, నవీన్‌రెడ్డి, ప్రసాద్, నాగభూషణం, రామకృష్ణ, సంజయ్‌కుమార్ సింగ్, సంక్షేమ అధికారి నరసింహం పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

పిడుగురాళ్ల, మార్చి 10 : రానున్న సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరిపేందుకు అందరూ సహకరించాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని కోరుతూ ఓటు ఆవశ్యకతను గుర్తు చేస్తూ పోలీసులు ఆదివారం కోనంకి, కోనంకితండా, పాతగణేశునిపాడు గ్రామాలలో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వీరాంజనేయులు, ఎస్ఐలు పఠాన్ రబ్బానిఖాన్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మాచవరంలో సూపర్ సిక్స్ పథకాల ప్రచారం

మాచవరం, మార్చి 10: మాచవరంలో సోమవారం బాబు సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించనున్నట్లు మండల పార్టీ కన్వీనర్ బి.వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కె.శౌరిబాబు ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హాజరవుతారని తెలిపారు.

సైకోను సాగనంపడానికి ప్రజలు సంసిద్ధం

● హైదరాబాద్ ఆత్మీయ సమావేశంలో యరపతినేని


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, మార్చి 10 : సైకో పాలకుడు జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధమయ్యారని గురజాల తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం గురజాల నియోజకవర్గానికి చెందిన ఐటీ రంగ ఉద్యోగులు, విద్య, వైద్య, ఉపాధి రంగాలలో స్థిరపడిన వారందరితో కూకట్‌పల్లిలోని ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్స్‌లో యరపతినేని శ్రీనివాసరావు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ రాష్ట్రాన్ని రాజధానిలేని రాష్ట్రంగా మార్చిన జగన్ పరిశ్రమలను వెళ్లగొట్టాడని, ఇసుక, మద్యం, మట్టి, మైనింగ్ మాఫియాతో దోచుకొని దాచుకోవడమే లక్ష్యంగా రాష్ట్రంలో జగన్ పాలన సాగుతుందని యరపతినేని విమర్శించారు. గురజాలలో పారిశ్రామిక రంగాన్ని నెలకొల్పేందుకు 100 ఎకరాలు కేటాయిస్తామని తెలిపారు. జనసేన ఎన్ఆర్ఐ నేత శశిధర్ మాట్లాడుతూ గురజాల అభివృద్ధి ప్రదాత యరపతినేనికి అన్నివిధాల సహకరిస్తామన్నారు. టీడీపీ జాతీయ క్రమశిక్షణా కమిటీ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు, పులుకూరి కాంతారావు మాట్లాడుతూ గురజాల నియోజకవర్గాన్ని టీడీపీ హయాంలో 16 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసిన ఘనత యరపతినేనిదేనని గుర్తుచేశారు. హైదరాబాద్ నలుమూలల నుంచి గురజాల ప్రాంతానికి చెందిన వారు, టీడీపీ, జనసేన కార్యకర్తలు, సానుభూతిపరులు వేలాదిగా హాజరయ్యారు. తొలుత ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో డాక్టర్ కర్నాటి వరలక్ష్మీ, తురకా వీరాస్వామి, సయ్యద్ అమీర్ అలి, వడ్డవల్లి సర్వేశ్వరరావు, పాండురంగ శ్రీను, వడ్డవల్లి సాంబశివరావు, కామిశెట్టి రమేష్, మునగా వెంకట్, గండికోట వెంకటేశ్వర్లు, జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, బడిగుంచల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ భద్రి, వున్నం సురేష్, పణితి రవి, ముప్పాళ్ల సాంబయ్య, చింతపల్లి హసన్ అహ్మద్, కటకం అంకారావు, నేలపల్లి బొల్లయ్య, అడపా శ్రీను, దండి వెంకటేశ్వరరావు, ఐటి ఉద్యోగులు, తదితరులున్నారు.


బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీలో టీడీపీ, జనసేన నేతలు

టీడీపీ, జనసేనతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం

మాచర్ల రూరల్, మార్చి 10 : అన్ని వర్గాల అభివృద్ధి టీడీపీ, జనసేనతోనే సాధ్యమని ఆ పార్టీ నేతలు అన్నారు. పట్టణంలోని 25వ వార్డులో ఆదివారం నిర్వహించిన బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీలో వారు మాట్లాడారు. చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో బ్రహ్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, జనసేన నేతలు నక్షత్రపు ప్రసాద్, లాలాగౌడ్, మంజుల అంజి, కొమెర అనంతరాములు పాల్గొన్నారు.

● కారంపూడి, మార్చి 10 : బాబాయిని గొడ్డలితో నరికించడమే గాక రాష్ట్రాన్ని మూడు ముక్కలుగా చేస్తానని చెబుతున్న గొడ్డలి పార్టీ (వైసీపీ)కి ఓటు వేయొద్దని టీడీపీ మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు పంగులూరి అంజయ్య అన్నారు. శనివారం రాత్రి పట్టణంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, మాజీ అధ్యక్షుడు మోదీన్‌సా, తండా మస్తాన్‌జాని, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాలునాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాల్వ పేరయ్య, పట్టణ కార్యదర్శి తోట నరసింహారావు, మాజీ ఉప ఎంపీపీ పంగులూరి పుల్లయ్య, ఒప్పిచర్ల బొల్నేడి హరికృష్ణ, చప్పిడి రాము, బొల్నేడి శ్రీనివాసరావు, బీసీ సెల్ కన్వీనర్ గోరంట్ల నాగేశ్వరరావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు తుపాకుల చిన రత్తయ్య, నాగవరపు రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు, కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

కారంపూడి, మార్చి 10: కర్మాగారంలో విధులు నిర్వహించే సమయంలో ఉద్యోగులు, కార్మికులు అప్రమత్తంగా ఉండాలని నరసరావుపేట ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు సూచించారు. కారంపూడిలోని శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీలో శనివారం నిర్వహించిన 53వ జాతీయ భద్రతా దినోత్సవంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. అనంతరం వ్యాసరచన, నినాదాలు, చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ జీఎం సైదిరెడ్డి, అడ్వైజర్ రాజేంద్రప్రసాద్, ఏజీఎం బాలమురళీకృష్ణ పాల్గొన్నారు.

అంబేద్కర్ గురుకుల ప్రవేశ పరీక్షలు

విజయపురిసౌత్, మార్చి 10 : స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఐదో తరగతిలో ప్రవేశానికి 100 మంది, ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి 117 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. నిర్దిత సమయానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకున్నారు. ప్రిన్సిపాల్ మేరిమంజుల, అబ్జర్వర్ ఎన్.మంజుల పర్యవేక్షించారు.

పకడ్బందీగా పది పరీక్షలు : ఎంఈవో

రెంటచింతల, మార్చి 10 : విద్యార్థులకు కీలకమైన పదో తరగతి పరీక్షల నిర్వహణకు మండలంలోని నాలుగు సెంటర్లలో ఏర్పాట్లు పరిశీలించినట్లు ఎంఈవో 2 శివనాగేశ్వరరావు చెప్పారు. 18 నుంచి ప్రారంభమయ్యే పరీక్షలు 30 వరకు జరగనున్నాయి. సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల, వైఆర్ఎస్ హైస్కూల్, సెయింట్ ఆన్స్, ఫాతిమా విద్యానికేతన్‌లో పరీక్షలుంటాయన్నారు. మొత్తం 840 మంది బాల బాలికలు పరీక్షలకు హాజరు కాబోతున్నట్లు పేర్కొన్నారు.

మట్టి తవ్వకాలు నిలిపివేత

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గురజాలటౌన్, మార్చి 10 : మండలంలోని పులిపాడులో దండి వాగు, చెరువులో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి తన సిబ్బందిని దండి వాగు, చెరువు వద్దకు పంపి మట్టి తవ్వకాలను నిలిపివేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరిపితే సహించేది లేదని హెచ్చరించారు.

శివరాత్రికి ఆర్టీసీ ఆదాయం రూ.9.19 లక్షలు

రెంటచింతల, మార్చి 10 : మహాశివరాత్రి, సాగరమాత ఉత్సవాలకు వివిధ బస్సులను తిప్పడం వలన రూ.9.19 లక్షల ఆదాయం వచ్చినట్లు మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ రెంటపాళ్ల పిచ్చయ్య చెప్పారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సత్రశాల, శ్రీశైలం, మన్నేపల్లి,తేరాల, దైద పుణ్యక్షేత్రాల నుంచి రూ.6 లక్షలు, సాగరమాత పుణ్యక్షేత్రం ద్వారా రూ.3.19 లక్షలు వచ్చాయన్నారు. సత్రశాల నుంచి రూ.3 లక్షల 43 వేలు , శ్రీశైలం నుంచి రూ.2 లక్షల 6 వేలు వచ్చిందన్నారు.

మేదరమెట్లకు తరలివెళ్లిన వైసీపీ నేతలు

మాచర్ల రూరల్, మార్చి 10: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం నిర్వహించిన మేదరమెట్ల సిద్ధం సభకు మాచర్ల నియోజకవర్గం నుంచి వైసీపీ నేతలు భారీగా తరలివెళ్లారు. నేతలంతా ముందుగా మాచర్లకి చేరుకున్నారు. బస్సులు, ప్రైవేటు వాహనాల్లో మేదరమెట్లకు వెళ్లారు. ఈ వాహనాలను ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు.

హాల్ టిక్కెట్లలో తప్పుల సవరణకు అవకాశం : డిప్యూటీ ఈవో

రెంటచింతల, మార్చి 10 : పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల హాల్‌టిక్కెట్లలో తప్పులు ఉంటే సవరించుకునేందుకు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ అవకాశం కల్పించినట్లు సత్తెనపల్లి డిప్యూటీ ఈవో వి.వెంకటేశ్వరరావు చెప్పారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మీడియం, సబ్జెక్టుల్లో ఏమైనా తప్పులు ఉంటే సవరిస్తారన్నారు.పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థుల హాల్ టిక్కెట్లను పరిశీలించి వారి మీడియం, సబ్జెక్టుల్లో తేడాలుంటే వెంటనే ప్రభుత్వ పరీక్షల డైరక్టర్‌కు తెలియజేయాలన్నారు. సత్తెనపల్లి డిప్యూటీ ఎడ్యుకేషన్ పరిధిలో 14 మండలాలు, 83 జిల్లా పరిషత్ పాఠశాలలున్నాయన్నారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసం పొత్తులు : ఉల్లం

సత్తెనపల్లి, మార్చి 10 : రాష్ట్ర ప్రయోజనాల కోసమే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పొత్తులు పెట్టుకున్నారని హైకోర్టు న్యాయవాది, టీడీపీ నేత ఉల్లం శేషగిరిరావు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీజేపీపై పొత్తుతో వైసీపీ తప్పుగా మాట్లాడటం ఆ పార్టీ పతనానికి నిదర్శనం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు తెలుగుదేశం పార్టీకి మొగ్గు చూపటంతో వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. జగన్ వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. మరలా రాష్ట్రం అభివృద్ధి జరగాలన్నా, అమరావతి రాజధానిగా కొనసాగాలన్నా టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

భక్తుల సేవలో పలు సేవా సంస్థలు

అమరావతి, మార్చి 10 : బాలచాముండికా సమేత అమరేశ్వర స్వామి దివ్యరథోత్సవాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తజనులకు పలు సేవాసంస్థలు ఆతిథ్యం ఇచ్చి స్వాగతం పలికాయి. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సహకారంతో ముస్లిం యూత్ చేపల సుభానీ ఆధ్వర్యంలో కేసరి, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. భాష్యం ప్రవీణ్ సహకారంతో భక్తులకు మజ్జిగ, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. సత్తెమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.


భక్తులకు కేసరి పంపిణీ చేస్తున్న ముస్లిం యూత్

రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శిగా జయరామ్

సత్తెనపల్లి, మార్చి 10 : తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా పట్టణానికి చెందిన అనుమోలు జయరామ్‌ను టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సూచనల మేరకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియమించినట్టు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల కాపీని జయరామ్ ఆదివారం విలేకరులకు అందించారు. తన పై నమ్మకంతో పదవి ఇప్పించిన కన్నా నమ్మకాన్ని వమ్ము చేయ కుండా నియోజకవర్గంలో టీడీపీ విజయం కోసం పని చేస్తానని తెలిపారు.

హామీల అమలుపై అబద్ధాలు : నల్లమోతుల

రాజుపాలెం, మార్చి 10 : సిద్ధం సభలో సీఎం జగన్ చెప్పిన మాటలు మొత్తం కూడా సత్యదూరమని తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు నాయకులు నల్లమోతుల శ్రీనివాసరావు(వాసు) చెప్పారు. మండలంలోని రాజుపాలెం గ్రామంలో ఉన్న మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావే శంలో వాసు మాట్లాడుతూ పాడి రైతుకు ప్రతి లీటర్‌కు నాలుగు రూపాయలు బోనస్ ఇస్తాననే అబద్ధపు హామీ ఇచ్చి నేటికీ కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. పల్నాటి రైతులకు సాగునీరు అందజేయాలనే సదుద్దేశంతో అనాటి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేసిన గోదావరి-పెన్నా ఎత్తిపోతల పథకానికి జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత మంగళం పలికి సస్యశ్యామలంగా ఉండే పల్నాటి భూములను ఎడారిగా మార్చాడన్నారు. మండల అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు, నాయకులు చొక్కా శ్రీను, పగడాల శ్రీను, వర్ల శ్రీను, వాసా వెంకటేశ్వర్లు, లేబాకుల బ్రహ్మయ్య, శావా శామ్యేలు ఉన్నారు.

రోశయ్య విగ్రహం ఏర్పాటును అడ్డుకోవటం దారుణం

సత్తెనపల్లి, మార్చి 10 : మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహ నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం అడ్డుకోవటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి దివ్వెల శ్రీనివాసరావు ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. రోశయ్య విగ్రహావిష్కరణకు అన్ని అనుమతులు ఉన్నా వైసీపీ ప్రభుత్వం అడ్డుకోవటం దుర్మార్గం అన్నారు. ఆర్యవైశ్యులు వైసీపీకి వ్యతిరేకంగా ఓటు వేసి బుద్ధి చెపుతామన్నారు.

ఉచిత రక్త పరీక్షల శిబిరం

సత్తెనపల్లి, మార్చి 10 : టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు పట్టణంలోని 8వ వార్డులో ఆదివారం ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. టీడీపీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రక్త పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డీ.బాపయ్య చౌదరి, బలిజేపల్లి సురేష్ కుమార్, చిలకా శ్యామ్, గుజ్జర్లపూడి చంద్రకాంత్, బుల్లా నాగరాజు, గుజ్జర్ల పూడి స్టాలిని, చింతపల్లి అజయ్, నూర్ బాషా జానీ బాబు, కంభాల వెంకటేశ్వర్లు, పూజల వెంకట కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మాచర్ల రూరల్, మార్చి 10 : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన మాచర్లలో జరిగింది. తుమ్మలచెరువుకు చెందిన ప్రశాంత్ ద్విచక్ర వాహనంపై శనివారం రాత్రి విజయపురిసౌత్‌లో జరుగుతున్న సాగరమాత ఉత్సవాలకు వెళ్తున్నారు. పట్టణంలోని రింగురోడ్డు వద్ద గల కంటి ఆసుపత్రి సమీపంలోకి రాగానే 22వ వార్డుకు చెందిన విజయ్ రోడ్డు దాటుతుండగా ఢీకొట్టాడు. ఈ సంఘటనలో విజయ్, ప్రశాంత్‌లకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను మాచర్లలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వారిని నరసరావుపేట తరలించారు.

ఫ్లెక్సీ తొలగింపు

సత్తెనపల్లి, మార్చి 10 : పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో చెక్ పోస్టు వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఫ్లెక్సీని వైసీపీ నేతలు తొలగించారు. ఆ ఫ్లెక్సీ స్థానంలో మంత్రి అంబటి రాంబాబు ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. కన్నా ఫ్లెక్సీని తొలగించి వైసీపీ ఫ్లెక్సీ ఏర్పాటు చేయటంపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పల్నాడు కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా కుముదిని

గుంటూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా కోనేరు రంగారావు కమిటీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఆర్.కుముదిని సింగ్‌ని ప్రభుత్వం నియమించింది. ఇదివరకు జారీ చేసిన ఉత్తర్వులలో ఆమెని రాష్ట్ర గృహనిర్మాణ శాఖలో పోస్టింగ్ చేసింది. వాటిని రద్దు చేసి ఆదివారం పల్నాడు జిల్లాకు బదిలీ చేసింది.

సిద్ధం పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

● మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

పెదకూరపాడు, మార్చి 10 : సిద్ధం సభ పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ రాజకీయ ప్రచారం నిర్వహించుకుంటూ ప్రజాధనాన్ని దోపిడీ చేస్తూ ఎన్నికల యాత్ర జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే పోలవరాన్ని అటకెక్కించినందుకు రైతన్నల ఆగ్రహాన్ని తట్టుకోలేక పలాయనం చిత్తగించటానికి సిద్ధంగా ఉన్నానని చెప్పాలని, సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పి ఉద్యోగులను మోస గించినందుకు వారి ఆగ్రహానికి గురి కాకుండా సిద్ధంగా ఉన్నానని చెప్పాలని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్, రాజధాని ఇక్కడే ఉంటుందని చెప్పి మోసగించినందుకు రైతుల ఆగ్రహానికి గురికాక ముందే పలాయనం చిత్తగించటానికి సిద్ధంగా ఉన్నానని చెబితే బాగుంటుందన్నారు.

జ్వర బాధితులకు తక్షణ వైద్య సేవలందించాలి


జ్వర పీడితులను పరామర్శిస్తున్న భాష్యం ప్రవీణ్ తదితరులు

క్రోసూరు, మార్చి 10 : క్రోసూరు మండలంలో వివిధ గ్రామాల్లో విష జ్వరాల భారిన పడి అనేక మంది బాధపడుతున్నారని, ప్రభుత్వం వెంటనే వారికి వైద్య సేవలను మెరుగుపరచాలని తెలుగుదేశం పార్టీ నాయకులు భాష్యం ప్రవీణ్ డిమాండ్ చేశారు. జ్వరాలతో సత్తెనపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పీసపాడు గ్రామస్థులను ఆదివారం ఆయన పరామ ర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. మండలంలోని గుడిపాడు, గాదెవారిపాలెం, గరికపాడు, హసానాబాద్, అవుల వారిపాలెం గ్రామాల్లో అనేక మంది జ్వరాలతో బాధ పడుతున్నా పట్టించుకొనేవారే లేరన్నారు. ఆయా గ్రామాల్లో ప్రత్యేక వైద్యులను నియమించి శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. ఆయన వెంట పార్టీ నియోజకవర్గ నాయకులు కంచేటి సాయి బాబు తదితరులు ఉన్నారు.

● అచ్చంపేట, మార్చి 10 : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం టీడీపీ నాయకుడు భాష్యం ప్రవీణ్ పర్యటించి పలువురితో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. వేల్పూరులోని ఎన్‌టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన భాష్యం ప్రవీణ్ అచ్చంపేటలోని సాయి బాబా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోళ్ళూరు పునరావాస కేంద్రంలో మండలంలోని ఎస్టీ నాయకులతో కలసి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ప్రవీణ్‌ను అనేక మంది ఘనంగా సత్కరించారు. అచ్చంపేటలోని ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద నుంచి హనుమాన్ విగ్రహం వరకు ర్యాలీలో పాల్గొన్న ఆయన ఆంజనేయుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. వందలాది మంది టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

గురవయ్య అందించిన సేవలు మరువలేనివి

సత్తెనపల్లి, మార్చి 10 : ధూళిపాళ్ల రైతు సేవా సహకార సంఘం బ్యాంక్ చైర్మన్‌గా నరిచేటి గురవయ్య అందించిన సేవలు మరువలేనివని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ నేత మన్నెం శివ నాగమల్లేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని 2వ వార్డు లెనిన్ నగర్‌లో ఆదివారం నరిచేటి గురవయ్య వర్ధంతిని నిర్వహించారు. గురవయ్య విగ్రహానికి కన్నా, ముప్పాళ్ల నాగేశ్వరరావు, పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎలినేడి రామస్వామి, మారుతీ వరప్రసాదు, నరిచేటి వేణుగోపాల్, నరిచేటి తాండవ కృష్ణ, దరువూరి నాగేశ్వరరావు, ఇర్మియా, కంభాల శ్రీనివాస్, కటకం రామకృష్ణ, చౌట శ్రీను, ఆళ్ల సాంబయ్య, మారూరి లింగారెడ్డి, పూజల వెంకట కోటయ్య, కల్లం వీర భాస్కర్‌రెడ్డి, దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్, గద్దె చలమయ్య, పొట్ల ఆంజనేయులు, మార్కెట్ రాజు, ఎలినేడి లక్ష్మీతులసీ, సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్నాకు సన్మానం

సత్తెనపల్లి, మార్చి 10 : టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సయ్యద్ మహబూబ్ ఆదివారం టీడీపీ ప్రజా వేదికలో టీడీపీ, జనసేన అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తనకు పదవి ఇప్పించిన కన్నా నమ్మకాన్ని వమ్ము చేయకుండా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తానన్నారు. సయ్యద్ మహబూబ్‌ను కన్నా అభినందించారు. టీడీపీ నేతలు తాతా జయ ప్రకాష్ నారాయణ, నూర్ బాషా జానీ బాబు, సయ్యద్ పెద కరిముల్లా, రాంబో బుడే, అబ్దుల్ నబీ ఉన్నారు.

సీపీఎస్ రద్దు హామీ మేనిఫెస్టోలో చేర్చే అంశాన్ని పరిశీలించాలి

● అచ్చెన్నాయుడును కోరిన ఎంపీ శ్రీ కృష్ణదేవరాయలు


ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు

క్రోసూరు, మార్చి 10 : రాష్ట్రంలో సీపీఎస్ రద్దు హామిని తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో చేర్చే అంశాన్ని పరిశీలించాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నా యుడును నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ స్టాండ్ ఏమిటో తెలియజెప్పాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు ఆదివారం ఎంపీని కలసి వినతి పత్రం సమర్పించారు. ఎంపీ వారి ఎదుటే అచ్చెన్నాయుడుతో మాట్లాడారు. మేనిఫెస్టోలో చేర్చే అంశాన్ని తప్పనిసరిగా పరిశీలిస్తామని అచ్చెన్నాయుడు హామి ఇచ్చినట్టు ఎంపీ తమకు తెలిపారని ఉద్యోగుల సంఘం నాయకులు తెలిపారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలూరి పిచ్చయ్య, గౌరవ సలహాదారుడు తూమాటి శరత్, సీపీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు నీలం చంద్రం, అయ్యపస్వామి పాల్గొన్నారు.

వైభవంగా చేజర్ల కపోతేశ్వర స్వామి తిరునాళ్ళ


చేజర్ల కపోతేశ్వర స్వామి

నకరికల్లు, మార్చి 10 : చేజర్ల కపోతేశ్వర స్వామి తిరునాళ్ళ ఆదివారం రాత్రి వైభవంగా జరిగింది. తిరునాళ్ళను పురస్కరించుకొని గంగా భ్రమరాంబ పార్వతి సమేత కపోతేశ్వర స్వామిని దర్శించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. సుప్రభావ సేవతో పూజలను ప్రారంభించి మేలుకొలుపు, బలిహరణ, రుద్రహోమం చేశారు. గ్రామోత్సవం నిర్వహించారు. స్వామిని నాలుగు వాహనాలలో గ్రామ వీధుల్లో ఊరేగింపు చేశారు. ఎదురు కోల ఉత్సవాన్ని నిర్వహించారు. రెండు భారీ విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకస్వామి కొండకావూరి వెంకట్రామయ్య శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ఈవో వై.వెంకయ్య, దేవదాయ ఉద్యోగి తానా కొండలు, పుల్లారెడ్డి తిరునాళ్ళ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పులిచింతల ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేయాలి : సీపీఎం

క్రోసూరు, మార్చి 10 : పులిచింతల ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసి పెదకూరపాడు నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గంజిమాల రవిబాబు కోరారు. క్రోసూరు ఆమంచి భవన్‌లో ఆదివారం జరిగిన నియోజకవర్గ సీపీఎం ప్రాంతీయ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎం నాయకుడు రావెళ్ళ వెంకటేశ్వర్లు సమావేశానికి అధ్యక్షత వహించారు. రాబోయే ఎన్నికల్లో పులిచింతల ఎత్తిపోతల పథకం నిర్మాణం చేపట్టే వారికే ఓట్లు వేస్తామని రైతాంగం స్పష్టం చేయాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు తిమ్మిశెట్టి హనుమంతరావు, అవుల ఆంజనేయులు, అత్తోట బాలయ్య, చిలకా ఏసయ్య, గంజిమాల ఎలిశమ్మ, ఏపూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులు లేక ఇబ్బంది పడ్డ ప్రజలు : ఆలీబాషా

నకరికల్లు మార్చి 10 : వైసీపీ ప్రభుత్వం ఆదివారం నిర్వహించిన సిద్ధం సభకు మేదరమెట్లకు ఆర్టీసీ బస్సులను తరలించటంతో ప్రజలు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని టీడీపీ జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ అలీ బాషా అన్నారు. ఆదివారం రాత్రి నకరికల్లు టీడీపీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామదాసు, రావు మాధవరావు, షేక్ ఖాశిం, ఎం.కాశీ విశ్వనాథం, ఆర్.గోపీ కృష్ణ, కొల్లి వెంకయ్య, వేముల వెంకట గురువులు, సంగుల కోటయ్య, పీ ఆంజనేయులు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

పొత్తులను ప్రజలు హర్షిస్తున్నారు

● పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు

వినుకొండ, మార్చి 10: రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో చేరడంపై రాష్ట్ర ప్రజలు హర్షిస్తున్నారని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన పోవాలని, చంద్రన్న పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. విభజన హామీలు నెరవేరాలన్నా, రాష్ట్రంలో క్రొత్త ప్రాజెక్టులు రావాలన్నా కేంద్రం సహకారం అవసరమన్నారు. రాష్ట్ర భవిషత్తు లక్ష్యంగా ఎన్డీఏ కూటమిలో చేరారన్నారు. 2014లో బీజేపీ కూటమి విజయవంతమైందని, ఏపీజే అబ్దుల్ కలాంను ఎన్డీఏ కూటమి రాష్ట్రపతిగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అవినీతికి అంతులేదని, బాబాయి హత్యను ప్రోత్సహించిన జగన్ నాలుగు లక్షల కోట్లు లూటీ చేశారని ఆరోపించారు. రాష్ట్రం నుంచి జగన్‌ను తరిమివేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కూటమిలో భాగంగా నరసరావుపేట ఎంపీ స్థానాల్లో అభ్యర్థులు విజయం తథ్యమని వివరించారు. కార్యక్రమంలో మీసీల మురళీకృష్ణయాదవ్, రొడ్డ వీరాంజనేయరెడ్డి, సౌదాగర్ జానీ బాష, జరపల గోవింద్‌నాయక్, వంకాయలపాటి పేరయ్య తదితరులు ఉన్నారు.

కోసి ఉంచిన కందిపంట దహనం

● కౌలు రైతుకు జీవీ పరామర్శ



కౌలు రైతు యక్కల నారాయణను పరామర్శిస్తున్న పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఆంజనేయులు

వినుకొండ టౌన్, మార్చి10: పంట పొలంలో కోసి ఉంచిన కందికట్టెను గుర్తుతెలియని దుండగులు దహనం చేసిన సంఘటన మండలంలోని నడిగడ్డ గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం మేరకు వివరాలను పరిశీలిస్తే టీడీపీకి అనుకూలంగా పనిచేస్తున్నాడనే ఉద్దేశంతో యక్కల నారాయణ సాగుచేస్తున్న ఎకరంన్నర కందిపంటను కోసి పొలంలో గూడువేయగా, గుర్తు తెలియని వ్యక్తులు కావాలనే అక్కసుతో పంటను తగలబెట్టడంతో సుమారు రూ.65వేల రూపాయలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. వైసీపీకి చెందినవారే తగలపెట్టి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం తెలుసుకున్న పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని కౌలు రైతు యక్కల నారాయణను పరామర్శించి, జరిగిన సంఘటనపై విచారం వ్యక్తం చేశారు. గతంలో ఇదే గ్రామంలో మిర్చిపైరును ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు జరుగుతున్న పరిణామాలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

250 మందికి వైద్య పరీక్షలు

నరసరావుపేట రూరల్, మార్చి 10: పట్టణంలోని కిడ్నీకేర్ హాస్పిటల్‌లో కన్సల్టెంట్ డాక్టర్ జహీర్ అబ్బాస్ షేక్ 5వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని కిడ్నీ కేర్ వైద్యశాల వ్యవస్థాపకుడు షేక్ మస్తాన్ తెలిపారు. వైద్యశిబిరంలో సుమారు 250 మందికి 4500 రూపాయల విలువైన రక్త పరీక్షలను 550 రూపాయలకు అందించారు. అదనంగా, 250 మంది రోగులు రేడియాలజిస్ట్ డాక్టర్ షాహీన్ సయ్యద్ నిర్వహించిన అల్ట్రాసౌండ్ క్యూబ్ పరీక్షలను నిర్వహించారు. అనంతరం రోగులకు మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కిడ్నీ కేర్ వైద్యశాల వ్యవస్థాపకుడు షేక్ మస్తాన్, షబీర్ సయ్యద్, రామ్‌దేవ్ గుప్తా తదితరులు హాజరయ్యారు.



క్యాలెండర్లను పంపిణీ చేస్తున్న టీడీపీ, జనసేన నాయకులు

భవిష్యత్తుకు గ్యారెంటీ క్యాలెండర్లు పంపిణీ

వినుకొండ టౌన్, మార్చి 10: మండలంలోని జయాపురంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ క్యాలెండర్లను టీడీపీ, జనసేన నాయకులు ఆదివారం పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి టీడీపీ, జనసేన ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామంలోని సమస్యలను తెలుసుకొన్నారు. టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు నక్కా రమణారావు, టి.అనిల్, మొగలి వెంకట్రావు, గండికోట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అభినందనలను తెలుపుతున్న శివశక్తి పౌండేషన్ చైర్మన్ లీలావతి

నాట్య గురువులకు అభినందన

వినుకొండ టౌన్, మార్చి 10: శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినుకొండలోని స్నేహ సంగీత, నాట్య అకాడమీకి చెందిన నాట్య గురువులు పోలూరి మోక్షశ్రీ లాస్య, కారుపల్లి హర్షిణిలను ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ అధినేత్రి గోనుగుంట్ల లీలావతి మాట్లాడుతూ నాట్య అకాడమీ ద్వారా చిన్నారులకు నాట్యం నేర్పుతూ మలేషియా, శ్రీలంక, దుబాయ్‌లలో నాట్య ప్రదర్శనలు నిర్వహించి పలు పురస్కారాలు అందుకోవడం అభినందనీయమన్నారు. నాట్య అకాడమి ప్రిన్సిపాల్ ప్రతిమా సునీల్ చిన్నారుల తల్లిదండ్రుల సహకారంతో వినుకొండలో నాట్య అకాడమీ బ్రాంచ్‌ను ఏర్పాటుచేసి నాట్యం, క్రమశిక్షణ నేర్పడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పీవీ సురేష్‌బాబు తదితరులున్నారు.

పేద బ్రాహ్మణులకు నిత్యావసరాల పంపిణీ



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న బ్రాహ్మణ సేవాసమితి సభ్యులు

వినుకొండ టౌన్, మార్చి 10: బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని జీవీ మాధవరావు కార్యాలయంలో 6 పేద బ్రాహ్మణ కుటుంబాలకు బియ్యం, నూతన వస్త్రాలను సేవాసమితి సభ్యులు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన పే ద బ్రాహ్మణులను ఆదుకోవడం కోసం సేవాసమితిని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో చింతలచెరువు రాఘవేంద్రరావు, బొగ్గరం మార్కండేయశర్మ, మాదిరాజు నాగేశ్వరరావు, గాదె రాధిక, భువనగిరి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

మూతబడిన వైఎస్సార్ సుజల పథకాలు



బొందిలిపాలెంలో మూతబడిన వైఎస్సార్ సుజల పథకం

ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రజలకు తాగునీటి ఇక్కట్లు

శావల్యాపురం, మార్చి 10: గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని తక్కువ ధరలకు అందించాలన్న లక్ష్యంతో గత టీడీపీ ప్రభుత్వం లక్షలు ఖర్చుచేసి గ్రామాలలో ఏర్పాటు చేసిన మినీ వాటర్‌ప్లాంట్‌లు ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూతపడ్డాయి. ఎన్టీఆర్ సుజల పథకాల పేరుతో టీడీపీ ప్రభుత్వం శావల్యాపురం మండలంలోని కారుమంచి, వయ్యకల్లు, గుంటుపాలెం, పిచికలపాలెం, చిన్నకంచెర్ల, ముండ్రువారిపాలెం, శానంపూడి, బొందిలిపాలెం, మతుకుమల్లి గ్రామాల్లో మినీ వాటర్‌ప్లాంట్‌లు ఏర్పాటు చేసింది. వినుకొండ మండలం పెదకంచెర్లలో నిర్మించిన మదర్ వాటర్ ప్లాంట్ నుండి ట్యాంకర్‌ల ద్వారా మినీ వాటర్‌ప్లాంట్‌లకు తాగునీటిని సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. అంతలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్టీఆర్ సుజల పథకాలను వైఎస్సార్ సుజల పథకాలుగా పేర్లు మార్చి వైసీపీ రంగులు వేసి పథకాన్ని ప్రారంభించారు. కొన్ని నెలలపాటు గ్రామాలకు తాగునీటిని సరఫరా చేశారు. కానీ ప్రభుత్వం అందించాల్సిన రాయితీలను కాంట్రాక్టర్లకు అందించకపోవడంతో నిర్వహణ భారంగా మారి వారు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. సుమారు రూ.4లక్షల వరకు విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయి. అంతలో మదర్ ప్లాంట్ కూడా మరమ్మతులకు గురవటంతో కాంట్రాక్టర్లు పథకాన్ని నిలిపేశారు. తరువాత కొత్తగా టెండర్లు పిలిచినా ఒక్క కాంట్రాక్టరు కూడా ఆసక్తి చూపకపోవడంతో మినీవాటర్ ప్లాంట్‌లు పూర్తిగా మూతబడ్డాయి. చివరి దశలో కాంట్రాక్టర్లు ప్రజలకు నెలవారీ కార్డులు అమ్మి అవి పూర్తి చేయకుండానే వెళ్ళిపోవడంతో ప్రజలు నష్టపోయారు. 20లీటర్ల క్యాను నీటిని రూ.2 నుంచి రూ.7వరకు పెంచినా చెల్లిస్తూనే వచ్చామని, కానీ ఇప్పుడు అది కూడా మూతబడడంతో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. వేసవి ప్రారంభం కావడంతో తాగునీటికి ఇంకెన్ని కష్టాలు పడాలోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చుచేసి నిర్మించిన పథకాలను ప్రభుత్వం ఇలా నిర్వీర్యం చేయడంపై ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి వైఎస్సార్ సుజల పథకాలను పునఃప్రారంభించి వేసవిలో తాగునీటిని అందించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నరసరావుపేట నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరటం ఖాయం

కార్యకర్తల సమావేశంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు





సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పక్కన టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ తదితరులు, సమావేశానికి హాజరైన మహిళలు, టీడీపీ కార్యకర్తలు

నరసరావుపేట టౌన్, మార్చి 10: తెలుగుదేశం పార్టీ నరసరావుపేట నియోజకవర్గంలో జెండా ఎగరవేయబోతున్నామని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఆదివారం నరసరావుపేట పట్టణం జమీందారు ఫంక్షన్ ప్లాజాలో టీడీపీ. జనసేన, బీజేపీ పార్టీల విస్తృత స్థాయి నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నియోజకవర్గంలో 40 సంవత్సరాలుగా ఒక గీతలో నడిచిందని, ఈ సారి ఆ గీతను డాక్టర్ చదలవాడ అరవింద బాబు చెరిపివేయబోతున్నారని చెప్పారు. డాక్టర్ చదలవాడ సౌమ్యమే ఈసారి ఎన్నికలలో కలిసి వస్తుందన్నారు. ప్రత్యర్థీపార్టీ బలహీనంగా ఉన్న సమయం అని, క్యాడర్ పూర్తిగా వదిలేసి మేము చేయము, చేస్తే మాకు వచ్చేది ఏమిటని నైరాశ్యం ఉన్నారని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు మంచిదేనని, దానిపైన పూర్తిగా నమ్మకం పెట్టుకోవడం అనేది సరికాదని, అన్యాయంగా ఉన్నా, తప్పుగా ఉన్నా ప్రజలు అంగీకరించరని అన్నారు. ప్రజలలో ఉత్సాహం ఉందని, ఈసారి గెలవాలని అంటున్నారని అన్నారు. మనకు అవకాశం ఇస్తే మనం ఏమి చేస్తామో చెప్పాలన్నారు. సమాజంలో ప్రశాంతత ఏవిధంగా తేస్తామో చెప్పాలన్నారు. నిజంగా పార్టీ పట్ల నిబద్ధత ఉంటే డోర్ టూ డోర్ క్యాంపెన్ తెలుగుయువత ముందుకు రావాలన్నారు. కేవలం ఇక్కడ ఉన్న ఓట్లుతో గెలవాలంటే కుదరదన్నారు. ఓటరు దగ్గరకు వెళ్ళాలని, వారిని గుర్తించి గౌరవించాలన్నారు. వీళ్ళు రావద్దు, వాళ్ళు రావద్దు అంటే కుదరదని, కొత్తవాళ్ళను ఆహ్వానించాలన్నారు. మనలో ఉన్న మనస్పర్ధలు పరిష్కరించుకోవాలన్నారు. చిలకలూరిపేటలో 17న బహిరంగ సభ నిర్వహించబోతున్నామని అన్నారు. బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. భవిష్యత్ గ్యారెంటిపై పూర్తిగా అవగాహన చేసుకొని ప్రజలకు వివరిస్తే మంచిదన్నారు. 25 సంవత్సరాల తర్వాత నరసరావుపేటలో గెలవబోతున్నామని చెప్పారు. కార్యక్రమానికి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్‌కుమార్ అధ్యక్షత వహించారు.

కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, నియోజకవర్గ పరిశీలకుడు మన్నవ వంశీమోహన్‌కృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వేల్పుల సింహాద్రియాదవ్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, పాడిబండ్ల నాగేశ్వరరావు, వేమలుపల్లి వెంకటనరసయ్య, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, టీడీపీ మైనారిటి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ మన్నాన్ షరీఫ్, మానుకొండ శివప్రసాదు, గొట్టిపాటి జనార్ధనబాబు, రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు పులుకూరి జగ్గయ్య, పి.నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ జెల్లెపల్లి శేషమ్మ, కనుమూరి లక్ష్మీ, చింతిరాల బాలు, దాసరి ఉదయశ్రీ, టీడీపీ విభిన్నప్రతిభా వంతుల రాష్ట్ర అధ్యక్షుడు పూదోట ఆంథోని అనిల్ కుమార్, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ట్రాక్టర్ ప్రమాదంపై కేసు నమోదు

నాదెండ్ల, మార్చి 10: ప్రమాదవశాత్తు ట్రాక్టర్ గుడిసెలోకి వెళ్లటంతో ఒక మహిళ మృతి చెందిన ఘటనపై నాదెండ్ల పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం మువ్వావారిపాలెంకు చెందిన కత్తి కాంతమ్మ, అంజయ్య దంపతులతో పాటు పలువురు సుబాబులు కొట్టేందుకు ఎండుగుంపాలెంకు వచ్చారు. కొన్ని రోజులుగా వారు తర్లుపాడు మేజరుపై గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. మార్చి 7వ తేదీన గ్రామానికి చెందిన గరికపాటి విఘ్నేష్ అదే కాలువ కట్టపై ఉన్న ట్రాక్టర్‌ను నడపటంతో అదుపుతప్పి గుడిసెలోకి దూసుకుపోయింది. ఈ ఘటనలో గుడిసెలో ఉన్న కత్తి కాంతమ్మ(52) తీవ్రంగా గాయ పడింది. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా మృతిచెందింది. భర్త అంజయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



వ్యర్థాల కుప్పలను చూపిస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి తదితరులు

అస్తవ్యస్తంగా పారిశుధ్యం

చిలకలూరిపేట అర్బన్, మార్చి 10: చిలకలూరిపేటలో చెత్త నిర్వహణ అస్తవ్యస్తంగా సాగుతోందని, బాగా పేరుకుపోయి దుర్గంధం వ్యాపిస్తోందని దీనిద్వారా ప్రజలు అనేకరకాల రోగాలబారిన పడుతున్నారని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలో బహిరంగ ప్రదేశంలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, మురుగు, పిచ్చి మొక్కలతో నిండిన మురుగు కాలువలు దర్శనమిస్తున్నాయని, చాలా ప్రాంతాల్లో చెత్తసేకరణ నిలిచిపోయిందన్నారు. స్థానిక 11వ వార్డులో ప్రచారానికి వెళ్ళిన ఆయన రహదారి పక్కనే పేరుకుపోయిన చెత్తకుప్ప దగ్గర టీడీపీ, జనసేన నాయకులతో కలసి సెల్ఫీ దిగారు. పట్టణంలో పారిశుధ్యం, మౌలిక వసతులు అధ్వానంగా ఉన్నాయన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం గాలికి వదిలివేసిందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తోట రాజా రమేష్, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ తల్లి ఆలయంలో పూజలు

రొంపిచర్ల, మార్చి 10: మండల కేంద్రమైన రొంపిచర్లలోని లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆలయంలో ఆదివారం పూజలు నిర్వహించారు. కల్యాణం జరిగి 16 రోజులైన సందర్భంగా స్వామి, అమ్మవార్లకు పూజలను నిర్వహించారు. అర్చకులు పేటేటి హరి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పూజల్లో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



విరాళం చెక్కును అందజేస్తున్న దాతలు

మహంకాళి ఆలయ పునఃనిర్మాణానికి విరాళం

నరసరావుపేట రూరల్, మార్చి 10: మండలంలోని ఇసప్పాలెంలోని మహంకాళి అమ్మవారి ఆలయ పునఃనిర్మాణ పునఃనిర్మాణం కోసం నరసరావుపేటకు జవ్వాజి హనుమత్ సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులు, వెంకట రమేష్, ఆదిలక్ష్మి దంపతులు రూ.1,00,116/- చెక్కును ఆదివారం ఆలయ కార్యనిర్వహణ అధికారి టి.సుధాకరరెడ్డికి అందజేశారు. అనంతరం ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి టి.సుధాకరరెడ్డి దాతలకు అందజేశారు. ఆలయ పునఃనిర్మాణ పునఃనిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆదివారం అమ్మవారికి ప్రత్యేక అలంకరణలుచేసి పూజలు నిర్వహించారు. భక్తులు భారీగా వచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తుతెలియని వృద్ధుడిమృతి

నరసరావుపేట రూరల్, మార్చి 10: పట్టణంలోని వినుకొండ రోడ్డులో ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. నరసరావుపేట రూరల్ ఎస్ఐ రోశయ్య తెలిపిన వివరాల ప్రకారం నరసరావుపేట పట్టణంలోని వినుకొండ రోడ్డులోని నక్షత్ర రెస్టారెంట్ దగ్గర వినుకొండ నుంచి విజయవాడ వెళ్తున్న ఆర్టీసీ బస్సు గుర్తుతెలియని వ్యక్తిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ బాలకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి ఒంటిపై ఎర్రని టీషర్టు, నల్లని ఫుల్ డ్రాయరు ధరించి ఉన్నాడు. మృతుని వివరాలు తెలిసిన వారు నరసరావుపేట రూరల్ పోలీసులను 9440796225, 9440796224, 8500821860 నంబర్లను సంప్రదించాలని రూరల్ ఎస్ఐ రోశయ్య తెలిపారు.

నేడు కౌన్సిల్ హాల్‌లో సంత్రీ మార్కెట్ వేలం

చిలకలూరిపేట, మార్చి 10: చిలకలూరిపేట మునిసిపాలిటీకి చెందిన సంత్రీ మార్కెట్ బహిరంగ వేలం సోమవారం ఉదయం 11 గంటలకు మునిసిపల్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహిస్తున్నట్టు కమిషనర్ సీహెచ్ గోవిందరావు ఆదివారం తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ మార్కెట్‌కు సంబంధించిన హక్కులను లీజుకు ఇచ్చేందుకు ఈ బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.



సావిత్రీబాయి పూలేకు నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

ఘనంగా సావిత్రీబాయి పూలే వర్ధంతి

చిలకలూరిపేట, మార్చి 10: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రీబాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళా సాధికారితకు ఆమె చేసిన కృషి ఎనలేనిదన్నారు.

మిత్ర సొసైటీ ఆధ్వర్యంలో ...

చిలకలూరిపేట, మార్చి 10: స్థానిక సేవా సంస్థ మిత్ర సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రి బాయి పూలే 127 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. కుల, మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ఛేదించిన ప్రేమ స్వరూపిణి సావిత్రిబాయి పూలే అని, ఆధునిక విద్య ద్వారానే స్త్రీవిముక్తి సాధ్యపడుతుందని నమ్మి అందుకు అనుగుణంగా ఆమె వ్యవహరించిందన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాలకు చెందిన నాగేశ్వరరావు, బీ శ్రీనునాయక్, వీ శ్రీనివాసరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

చిలకలూరిపేట, మార్చి 10: స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వారు నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత వాణి రంగారావు విగ్రహానికి చెరుకుపల్లి మాధురి తదితరులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, కోమలి, దేవి, యశోదమ్మ, వెంకటేశ్వరమ్మ, దుర్గ, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

దాతలకు అభినందనలు

నాదెండ్ల, మార్చి 10: నాదెండ్ల, మహాశివరాత్రిని పురస్కరించుకొని కోటప్పకొండకు అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామస్థులు విద్యుత్ ప్రభను నిర్మించారు. ఈ క్రమంలో అన్నదానానికి విజయవాడకు చెందిన దివంగత రొయ్యూరు యుగంధర లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం ఆయన భార్య కమల, కుమారుడు లక్ష్మీనరసింహ, సత్యానంద్‌లు అన్నదానం కోసం సుమారు రూ.5 లక్షలు వ్యయం చేశారు. ఆరువేల మందికి అన్నప్రసాద వితరణ చేసిన వారిని గ్రామస్థులు అభినందించారు.

పల్నాడు కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా కుముదిని

గుంటూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా కోనేరు రంగారావు కమిటీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఆర్ కుముదిని సింగ్‌ని ప్రభుత్వం నియమించింది. ఇదివరకు జారీ చేసిన ఉత్తర్వులలో ఆమెని రాష్ట్ర గృహనిర్మాణ శాఖలో పోస్టింగ్ చేసింది. వాటిని రద్దు చేసి ఆదివారం పల్నాడు జిల్లాకు బదిలీ చేసింది.



పత్రాలను పంపిణీ చేస్తున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

ప్రజలందరి ఆమోదంతో ఎన్డీఏలోకి టీడీపీ

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, మార్చి 10: తెలుగుదేశం పార్టీ ఎన్డీఏలో చేరికకు తెలుగు ప్రజల నుంచి విశేష ఆమోదం ఉందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. జగన్ ఐదు సంవత్సరాల పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్రం మళ్ళీ గాడినపడాలంటే కేంద్ర సహకారం తప్పనిసరి అన్నారు. కేంద్రం నుంచి అధిక సంఖ్యలో నిధులు రాబట్టేందుకే టీడీపీ బీజేపీతో పొత్తుకు అంగీకారం తెలిపిందన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయటం, ప్రజాస్వామ్యాన్ని వైసీపీ ఖూనీ చేయకుండా ఉండాలంటే పొత్తు తప్పనిసరి అన్నారు. బీజేపీతో పొత్తు అన్న మరుక్షణం నుంచే అధికార వ్యవస్థలో వణుకు మొదలైందని, తప్పుచేసిన అధికారులు బదిలీకి సిద్ధమయ్యారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు శంఖారావం కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 10, 19 20 వార్డులో సూపర్ - 6 పథకాలు, కళలలకు రెక్కలపై ఇంటికి ప్రచారం నిర్వహించారు. టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదిక సమావేశంలో మాట్లాడుతూ బీజేపీతో పొత్తును ముస్లిం మైనార్టీలు సైతం స్వాగతిస్తున్నారని, జగన్ లాంటి దుర్మార్గుడి పాలన అంతం కావాలంటూ ముస్లిం పెద్దలు వ్యాఖ్యానిస్తున్నట్టు ఆయన తెలిపారు. సిద్ధం సభల పేరిట జగన్‌రెడ్డి అరాచకం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. సభకు రాని జనంపై దాడిచేయటం, వందల కిలోమీటర్ల దూరం నుంచి జనాన్ని తరలించటం జగన్ ఓటమికి నిదర్శనం అన్నారు. జనంలేని విషయం ఎక్కడ బయటపడుతుందోనని మీడియాను సైతం నియంత్రిస్తున్నారన్నారు. అనంతరం జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరూ టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిని గెలిపించాలన్నారు.

ప్రమాద బాధితులకు ప్రత్తిపాటి పరామర్శ

చిలకలూరిపేట, మార్చి 10: కోటప్పకొండ తిరునాళ్ళ సందర్భంగా జరిగిన ప్రమాదంలో గాయపడిన బాధితులను మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. రెండు వేర్వేరు ప్రమాదాల్లో గాపడిన కందుల వీరాంజనేయులు, అకుల రామకృష్ణ, జువ్వాజి నాగేశ్వరరావులను పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

ప్రత్తిపాటి శరత్ అరెస్టుకు నిరసన

చిలకలూరిపేట, మార్చి 10: మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు ప్రత్తిపాటి శరత్ అరెస్టుకు నిరసనగా ఆదివారం రాత్రి చిలకలూరిపేట మండలం మిట్టపాలెంలో టీడీపీ శ్రేణులు కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. శరత్‌ను అన్యాయంగా కేసుల్లో ఇరికించారని వారు పేర్కొన్నారు. శరత్‌ను తక్షణం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం తెలుగు మహిళలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రాజకీయ కక్షతోనే ప్రత్తిపాటి కుటుంబంపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. శరత్‌ను బేషరతుగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దండా శ్రీనివాసరావు, చిలుకూరి రాజశేఖర్, డి. వేణుబాబు, చిలుకూరి రామారావు, దండా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా వినియోగదారుల కమిషన్ జడ్జి అనితను సత్కరిస్తున్న ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సభ్యులు

ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వైద్య శిబిరం

తిమ్మాపురం (యడ్లపాడు), మార్చి 10: చిలకలూరిపేటకు చెందిన స్వచ్ఛంద సంస్థ ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల కాటన్ అండ్ ఆగ్రో ప్రోడక్ట్స్ సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరాన్ని జిల్లా వినియోగదారుల కమిషన్ జడ్జి అనిత ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. 15మంది సభ్యులతో కూడిన డాక్టర్ల బృందం శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించారు. శిబిరానికి హాజరైన సుమారు 250 మందికి ఈసీజీ, ఎకో, రక్త పరీక్షలతోపాటు, గైనిక్, దంత పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ళ జయమ్మ మహిళా దినోత్సవ ప్రాముఖ్యం, మహిళా సాధికారత గురించి వివరించారు. అంతేగాకుండా మహిళా కార్మికుల ఆరోగ్యం, వారిలో వచ్చే ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించి పరిష్కార మార్గాలను సూచించారు. అనంతరం జడ్జి అనితను ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ కాటన్ అసోసియేషన్ అధ్యక్షుడు పెరవలి రాఘవరావు, ఏపీ టెక్స్‌టైల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటిరావు, డాక్టర్ శ్రావణ్‌కుమార్, డాక్టర్ వాసుదేవ అంకమ్మచౌదరి, డాక్టర్ ప్రఫుల్లాదేవి, డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సుష్మ, డాక్టర్ రంజిత్‌కుమార్, డాక్టర్ తేజస్వి, డాక్టర్ మైదిలిరాణి, డాక్టర్ శిరీష, డాక్టర్ అనిత, డైటీషియన్ ఎం ఇందిర, సంస్థ సెక్రటరీ విజయలక్ష్మి, సభ్యులు ఎండీ కరిమా, కోలా విజయలక్ష్మి, పి రమాదేవి, పి దుర్గ, సీహెచ్ నిర్మల, శైలజ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



పల్లపు అంకమ్మకు ఆర్థికసాయాన్ని అందజేస్తున్న మండల టీడీపీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు

ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థికసాయం

యడ్లపాడు, మార్చి 10: యడ్లపాడు బీసీ కాలనీకి చెందిన పల్లపు అంజమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందింది. స్థానిక నాయకుల ద్వారా అంజమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మజీమంత్రి, ప్రత్తిపాటి ఫౌండేషన్ చైర్మన్ ప్రత్తిపాటి పుల్లారావు రూ.10వేల ఆర్థికసాయాన్ని ప్రకటించారు. మండల టీడీపీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు ద్వారా అంజమ్మ భర్త అంకమ్మకు ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోపూరి వెంకయ్య, కాకుమాను చంటి, పోపూరి రత్తయ్య, పోపూరి వెంకయ్య ఉప్పలపాటి సీతారామయ్య, పల్లపు బలరాం, ఉప్పలపాటి శ్రీను, పి.నాగేశ్వరరావు, బి.దాసు తదితరులు పాల్గొన్నారు.

● నాదెండ్ల, మార్చి 10: మండలంలోని సంక్రాంతిపాడుకు చెందిన టీడీపీ కార్యకర్త గుంటి రాజశేఖర్ కుటుంబానికి టీడీపీ నాయకులు సాయం అందజేశారు. ఇటీవల ఆయన మృతిచెందగా ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా రూ.10వేలు ఆర్థికసాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. సాయంఅందించిన వారిలో మండల టీడీపీ అధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి పోతురాజు, నాయకులు ఎం.సాంబశివరావు, కే సాంబయ్య తదితరులు ఉన్నారు.